

# చైతన్యరథం



సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు


**Voice of the leader** ఆసుపత్రికి వెళ్లేందుకు సరైన రహదారి లేక అడవిలో మహిళ కాన్పు రాష్ట్రానికే అవమానకరం. ఇలాంటి గిరిజన ప్రజల జీవితాలలో మార్పు తెచ్చేలా, కష్టాలు తీర్చేలా ప్రభుత్వాలు పని చెయ్యాలి. అది తమ బాధ్యతగా పాలకులు వ్యవహరించాలి.

FIRST MULTIMEDIA E-PAPER IN ANDHRA PRADESH




## 500 కిలోమీటర్లు

**చిన్నతిప్ప సముద్రంలో శిలాఫలకం ఆవిష్కరణ**
**టొమోటో ప్రాసెసింగ్, కోల్డ్ స్టోరేజి ఏర్పాటుకు హామీ**
**మదనపల్లి నియోజకవర్గానికి ప్రయోజనం**

యువగళం పాదయాత్ర గురువారం మరో మైలురాయి చేరుకుంది. మదనపల్లి నియోజకవర్గం చిన్నతిప్పసముద్రం వద్ద 500 కిలోమీటర్లు పూర్తి చేసుకుంది. తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ తలపెట్టిన యువగళం పాదయాత్ర ఒక్కో మైలు రాయి చేరుకునే సందర్భంలో ఆ గ్రామానికి ఉపయుక్తమైన కార్యక్రమం చేపడుతున్నారు. అదే క్రమంలో 500 కిలోమీటర్లు పూర్తి చేసుకున్న సందర్భంగా మదనపల్లి నియోజకవర్గంలో రైతులు అత్యధికంగా సాగుచేసే టొమాటో రైతులకు ఉపయుక్తమైన నిర్ణయం తీసుకున్నారు. ఆ గ్రామంలో టొమాటో ప్రాసెసింగ్ యూనిట్ తో పాటు కోల్డ్ స్టోరేజ్ ని ఏర్పాటు చేయనున్నట్టు లోకేష్ హామీ ఇచ్చారు. ఇచ్చిన హామీకి గుర్తుగా ఆ గ్రామంలో లోకేష్ శిలాఫలకాన్ని ఆవిష్కరించారు.

## మైనారిటీలు జైహింద్ అనటం తప్పా?

- వైసీపీపై ధ్వజమెత్తిన నారా లోకేష్ -



- జైహింద్ అంటే ట్రోల్ చేస్తారా?
- టిడిపి హయాంలోనే మైనారిటీ సంక్షేమం
- సొంత డబ్బుతో మైనారిటీ రిజర్వేషన్‌లకోసం పోరాటం
- మైనారిటీ ప్రతినిధులతో లోకేష్ ముఖాముఖి

"దేశంలో పుట్టి, దేశ అభివృద్ధిలో భాగస్వాములైన మైనారిటీలు జైహింద్ అంటే తప్పేమిటి? దేశం తరువాతే ఏదైనా. దేశ భక్తిని కూడా తప్పు బట్టే నీచస్థితి వైసీపీది" అని తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ విమర్శించారు. మైనారిటీల సభలో జైహింద్ అని అన్నందుకు వైసీపీ వాళ్ళు తనను ట్రోల్ చేస్తూ, కించపరిచేలా పోస్ట్ లు పెడుతున్నారని ఒక మైనారిటీ యువకుడు వ్యక్తం చేసిన ఆవేదనపై లోకేష్ ఈ విధంగా స్పందించారు. యువగళం పాదయాత్రలో భాగంగా మదనపల్లి నియోజకవర్గం ఏనుమువారిపల్లిలో గురువారం మైనారిటీ లతో లోకేష్ ముఖాముఖి నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మైనారిటీ యువకులు లోకేష్ కు పలు సమస్యలు వివరించారు. వాటిపై లోకేష్ సానుకూలంగా స్పందిస్తూ టిడిపి హయాంలో మైనారిటీ సంక్షేమం కోసం చేపట్టిన కార్యక్రమాల గురించి వివరించారు. మైనారిటీ కార్పొరేషన్ ఏర్పాటు చేసిన

IIలో

## పిడిఎఫ్ అభ్యర్థులకు ద్వితీయ (2) ప్రాధాన్యత ఓటు

**టిడిపి రాజకీయ తీర్మానం**

టిడిపి అభ్యర్థికి మొదటి(1)ప్రాధాన్యత ఓటు

మిగిలిన ప్రాధాన్యాలు ఓటర్ల అవగాహన మేరకే

వైసీపీకి ఏ ప్రాధాన్యతా వేయకూడదు



శాసనమండలి పట్టభద్రుల నియోజకవర్గాలకు ఈనెల 13 వ తేదీన జరుగనున్న ఎన్నికలలో ద్వితీయ ప్రాధాన్యత (2) ఓటు పై తెలుగుదేశం పార్టీ స్పష్టత నిచ్చింది. పట్టభద్రుల నియోజకవర్గాలలో పిడిఎఫ్ అభ్యర్థులకు ద్వితీయ (2) ప్రాధాన్యత ఓటు వేయాలని టిడిపి నిర్ణయించింది. ఈ మేరకు పార్టీ ఆమోదించిన రాజకీయ తీర్మానాన్ని టిడిపి రాష్ట్ర అధ్యక్షుడు కింజరాపు అచ్చెన్నాయుడు గురువారం పత్రికలకు విడుదల చేశారు. టిడిపి అభ్యర్థులకు మొదటి (1) ప్రాధాన్యత ఓటు వేయాలని కోరారు. మిగిలిన ప్రాధాన్యత విషయంలో ఓటర్లు అవగాహన మేరకు వేయాలని కోరారు. వైసీపీ అభ్యర్థులకు ఏ విధమైన ప్రాధాన్యత ఓటు వేయకూడదని విజ్ఞప్తి చేస్తూ తీర్మానించారు. వైసీపీ అరాచకాలు, దౌర్జన్యాలు, అవినీతికి అడ్డుకట్ట వేసే అవకాశం ఈ ఎమ్మెల్సీ ఎన్నికల ద్వారా లభించిందని టిడిపి అభిప్రాయపడింది. ఈ ఎన్నికలలో వైసీపీని ఓడించటమే ఏకైక లక్ష్యంగా అందరూ పనిచేయాలని టిడిపి విజ్ఞప్తి చేసింది. టిడిపి తో కలసి వచ్చే వామపక్షాలకు సహకరించాలని నిర్ణయించారు. ప్రజాసంఘాలు కు స్వేచ్ఛ లేకుండా చేసి ప్రజాస్వామ్యాన్ని జగన్ అపహాస్యం చేస్తున్నారని టిడిపి పేర్కొంది. కల్తీ మద్యం, ఇతర దౌర్జన్యాలకు పాల్పడి ముద్దాయిగా ఉన్న వ్యక్తిని తూర్పు రాయలసీమ గ్రాడ్యుయేట్ ఎన్నికలలో వైసీపీ అభ్యర్థిగా నిలబెట్టారని టిడిపి పేర్కొంది. ఇలాంటి అరాచక శక్తులకు బుద్ధి చెప్పి ప్రజాస్వామ్యాన్ని కాపాడుకుందాం అని టిడిపి పిలుపు నిచ్చింది.




ఈ రిక్వెస్టులన్నీ మనకాడ కుదరదు
నా దగ్గర పది దొంగ ఓట్లు ఉన్నాయి,ఎంతిస్తావో చెప్పు!

## నన్ను దత్తత తీసుకోండి. మీకోసం పోరాడుతా

- చేనేత కార్మికులతో నారా లోకేష్

- చేనేత, పవర్ లూమ్ వస్త్రాలకు ప్రత్యేక లేబిలింగ్
- చేనేతకు ప్రత్యేక బ్రాండ్ ఏర్పాటుతో మార్కెట్ కు అనుసంధానం
- చేనేత కార్మికులకు గ్రామాల్లో హౌస్ కమ్ వర్కింగ్ షెడ్‌లు
- బీమా, వడ్డీలేని రుణాలు అందజేత
- చేనేత కార్మిక ప్రతినిధులతో లోకేష్ ముఖాముఖి



"మంగళగిరి లో నేను పోటీ చేస్తున్నాను. చేనేత సామాజిక వర్గం నన్ను దత్తత తీసుకోవాలని కోరుతున్నాను. మీ సమస్యలపై నేను పోరాడుతాను. టిడిపి గెలిచిన తరువాత సమస్యలు పరిష్కారం చేసే బాధ్యత నాది" అని తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ హామీ

IIలో

చైతన్యరథం

# యువగళం-జనవాణి
# 39వ రోజు
## 09-03-2023

**దేవతానగర్, మదనపల్లి (అన్నమయ్య జిల్లా).**

**అరాచకపాలన అంతమొందించాలన్న ప్రజాకాంక్షే యువగళానికి స్ఫూర్తి!**

రాష్ట్రంలోని జగన్మోహన్ రెడ్డి అరాచకపాలన అంతమొందించడమే లక్ష్యంగా కుప్పంలో జనవరి 27న నేను ప్రారంభించిన యువగళం పాదయాత్ర ఈరోజు మదనపల్లి రూరల్ చిన తిప్పసముద్రం వద్ద 500 కిలోమీటర్ల మైలురాయిని చేరుకుంది. సమాజమే దేవాలయం - ప్రజలే దేవుళ్లు అంటూ ప్రజల్లోకి వచ్చి ఆంధ్రప్రదేశ్ చరిత్రను తిరగరాసిన తాత ఎన్టీఆర్ స్ఫూర్తితో నేను చేపట్టిన యువగళానికి అంచనాలకు మించి ప్రజల్లో అనూహ్య స్పందన లభిస్తోంది. రాష్ట్రంలో గత 45నెలలుగా రాక్షస పాలనలో బాధితులుగా మారిన ప్రజానీకం దారిపొడవునా నన్ను కలుస్తూ చెబుతున్న సమస్యలు వింటుంటే జగన్ రెడ్డి పాలనలో జనం ఎంతగా విసిగిపోయారో అర్థమైంది. యువగళం గొంతునొక్కేందుకు పోలీసులను అడ్డుపెట్టుకొని ముఖ్యమంత్రి చేయని ప్రయత్నమంటూ లేదు. 13 నియోజకవర్గాల్లో 39రోజులపాటు 510కిలోమీటర్ల మేర సాగిన నా పాదయాత్రలో సగటున ప్రతి 32కిలోమీటర్లకు ఒకటి చొప్పున ఇప్పటివరకు 16 తప్పుడు కేసులను పోలీసులు నమోదుచేశారు. తాజాగా పీలేరు నియోజకవర్గం కలికిరిలో టపాసులు కాల్చారన్న కారణంపై కిషోర్ కుమారన్నతో సహా పలువురు టిడిపినేతలపై 3 కేసులు నమోదుచేశారు. కోట్లాదిప్రజల మనోభావాలను ప్రతిబింబిస్తూ రెట్టించిన ఉత్సాహంతో దూసుకెళ్తున్న యువగళం సైకో ప్రభుత్వాన్ని గద్దెదించేవరకు విశ్రమించబోదని మాట ఇస్తున్నాను. ఈరోజు పాదయాత్ర దారిలో పాలఏకరి సామాజికవర్గీయులు నన్ను కలిశారు. వైసిపి నేతల అరాచకాన్ని వారు తెలియజేశారు. నిమ్మనపల్లి మండలం రెడ్డివారిపల్లి పంచాయితీ ఎనుగొండపల్లిలో పాలెగారికోట సుమారు 200 సంవత్సరాల క్రితం 20 అడుగుల ప్రహరీగోడతో నిర్మించారు. ఈ పురాతన కోటను రెండునెలల క్రితం వైసిపినేతల దొంగపట్టాలు సృష్టించి పోలీసు, రెవిన్యూ అండదండలతో చారిత్రాత్మకమైన కోటగోడలను కూల్చేశారు. పురాతనమైన ఈ కట్టడాన్ని పరిరక్షించేందుకు చర్యలు తీసుకోండని కోరారు. వెంకటప్పకొండ వద్ద ఏకంగా కొండను తవ్వేస్తూ అక్రమ మైనింగ్ చేస్తున్న వైసిపినేతల అరాచకాన్ని ప్రత్యక్షంగా చూశాను. రాష్ట్రంలో జగన్, ఆయన సామంతరాజులు చేస్తున్న దోపిడీ పర్వానికి చారిత్రక కట్టడాలు, ప్రకృతి సంపద మాయమై పోతున్నాయి. ప్రజలు చైతన్యవంతులై అధికారపార్టీ నేతల దోపిడీపై ఎక్కడికక్కడ నిలదీస్తేనే ఈ అరాచకానికి అడ్డుకట్టపడుతుంది. యువగళం లక్ష్యం కూడా ఇదే... నాతో గొంతుకలపండి!

చిన తిప్పసముద్రం వద్ద తాళాలు వేసి ఉన్న ఫిష్ ఆంధ్ర మార్టును చూశాను. జగన్ బ్రెయిన్ చైల్డ్ ఫిష్ ఆంధ్రను చూశాక నా కళ్లు బైర్లుకమ్మాయి. ముఖ్యమంత్రి అనాలోచితంగా, అవగాహనా రాహిత్యంతో తెచ్చిన ఫిష్ ఆంధ్ర ఫినిష్ ఆంధ్రాగా మారిపోయింది. రాయలసీమని చంద్రబాబు ఎలక్ట్రానిక్స్ మాన్యుఫ్యాక్చరింగ్ హబ్‌గా తీర్చిదిద్ది లక్షలాది మందికి ఉద్యోగాలిస్తే జగన్ రెడ్డి చేపల్లేని చేపల దుకాణాలు ఇచ్చి కోట్లాది యువత ఆశలపై నీళ్లుచల్లారు. వెంకటప్పకొండ వద్ద టిడిపి హయాంలో చేపట్టి టిడ్కో ఇళ్లను చూశాను. గత ప్రభుత్వంలో 80శాతం పూర్తయి జగన్ రెడ్డి చేతగానితనంతో పాడుబెట్టిన టిడ్కో గృహాలను చూసి బాధేసింది. కొద్దిపాటి పనులు పూర్తిచేసి లబ్ధిదారులకు ఇళ్లు అప్పగించడం చేతగాని జగన్... మేం నిర్మించిన ఇళ్లకు సిగ్గులేకుండా వైసిపి రంగులు మాత్రం వేసుకున్నారు. లక్షల కోట్ల ప్రజాధనాన్ని అడ్డంగా దోచేసి పాపపు సొమ్ముతో ఊరికో ప్యాలెస్ కట్టుకున్న ముఖ్యమంత్రికి పేదవాడి గూటికష్టాలు పట్టకపోవడం విచారకరం.

Yours
Nara Lokesh

## యువగళం
## పాదయాత్ర షెడ్యూల్

ఇప్పటి వరకు నడిచిన దూరం కి.మీ.
510.5 కి.మీ.
40వ రోజు షెడ్యూల్ (10-3-2023)
మదనపల్లి నియోజకవర్గం
ఉదయం
9.00: మదనపల్లి రూరల్ దేవతానగర్ క్యాంప్ సైట్ నుంచి పాదయాత్ర ప్రారంభం.
9.15: మదనపల్లి 6వవార్డులో స్థానికులతో మాటామంతీ.
9.50: మదనపల్లి బర్మా సర్కిల్ లో స్థానికులతో భేటీ.
10.15: టౌన్ బ్యాంకు సర్కిల్ లో విశ్వబ్రాహ్మణులతో సమావేశం.
10.40: బెంగుళూరు బస్టాండు సర్కిల్ లో ముస్లిం పెద్దలతో సమావేశం.
11.00: అనిబిసెంట్ సర్కిల్ లో విద్యార్థులతో భేటీ.
11.25: ఎన్టీఆర్ సర్కిల్ లో స్థానికులతో మాటామంతీ.
12.15: 34వవార్డు నీరుగట్టువారిపల్లిలో భోజన విరామం.
సాయంత్రం
3.30: నీరుగట్టివారిపల్లి నుంచి పాదయాత్ర కొనసాగింపు.
4.00: టికెఎన్ వెంచర్ అన్నమయ్య నగర్ బహిరంగసభలో యువనేత ప్రసంగం.
5.30: తంబళ్లపల్లి నియోజకవర్గంలో యువనేత లోకేష్ ప్రవేశం.
6.30: తంబళ్లపల్లి నియోజకవర్గం నందిరెడ్డివారిపల్లి చేనేతనగర్ విడిది కేంద్రంలో బస.

1923 100 2023
పుట్టినరోజు
ఎన్ టి రామారావు



### మెట్ట రైతులకు వరం

రాయలసీమ, తెలంగాణలోని మెట్ట భూములకు సాగునీరు ఇవ్వడం కోసం బోర్ల నిర్మాణానికి ప్రణాళిక రూపొందించి, 60 రిగ్గులు కొనుగోలు చేసి, 1983 ముందు 1309 బోర్లు ఉండగా అదనంగా 14 వేల బోర్లు వేయించిన రైతు బాంధవుడు అన్న ఎన్.టి.ఆర్.

- టి.డి.జనార్దన్

శతవసంతాల యుగపురుషునికి నీరాజనం

### మన చంద్రన్న
అభివృద్ధి, సంక్షేమ విజనరీ



### శ్రమదానం

రైతులు, విద్యార్థులు, ఉపాధ్యాయులు ఉద్యోగులను భాగస్వాములను చేస్తూ రోడ్ల మరమ్మత్తులు, పంట కాలువలు, చెరువులు పూడికతీత, చెట్లు నాటడం వంటి కార్యక్రమాలకు 1996 జనవరిలో శ్రీకారం చుట్టారు మన చంద్రన్న

- టి.డి. జనార్ధన్

# ఎన్నికలను ప్రహసనంగా మార్చిన వైసిపి

**సీఈసీకి వర్ల రామయ్య ఫిర్యాదు**



వైసీపీ పాలనలో ఎన్నికల ప్రక్రియ ఓ ప్రసహనంగా మారిందని టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు వర్ల రామయ్య ధ్వజమెత్తారు. పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో బోగస్ ఓట్ల నమోదుపై న్యాయవాది వజ్జా శ్రీనివాస్ తో కలిసి టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు వర్ల రామయ్య సచివాలయంలో రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి ముకేశ్ కుమార్ మీనాకు ఫిర్యాదు చేశారు. అనంతరం వర్ల రామయ్య మీడియాతో మాట్లాడుతూ....ఎమ్మెల్సీ ఎన్నికల్లో వైసీపీ వేల సంఖ్యలో బోగస్ ఓట్లు చేర్చి ఎన్నికల ప్రక్రియను అపహాస్యం చేస్తోందన్నారు. పట్టభద్రుల ఓటర్ లిస్ట్ లో 30 శాతం బోగస్ ఓట్లే. 10 తరగతి చదవని వాళ్లను కూడా గ్రాడ్యుయేట్ ఓటర్ గా నమోదు చేశారని. ఒకే ఇంటి అడ్రస్ తో 44 ఓట్లు. వైసీపీ పార్టీ ఆఫీస్ అడ్రస్ తో 38 ఓట్లు ఉన్నాయని. ఒక్క తిరుపతిలోనే 7 వేల బోగస్ ఓట్లు ఉన్నాయని. వీటిపై పోలీసులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోవటం లేదన్నారు. పోలీసులే పట్టించుకోకపోతే ప్రజాస్వామ్యాన్ని ఇంకెవరు కాపాడుతారని ప్రశ్నించారు. తిరుపతిలో ఎమ్మెల్యే భూమన కరుణాకర్ రెడ్డి ఆధ్వర్యంలో బోగస్ ఓట్ల ప్రక్రియ సాగుతోంది. తిరుపతి ఎస్పీ భూమన కరుణాకర్ రెడ్డి చెప్పినట్టు ఆడుతూ బోగస్ ఓట్లకు సహకరిస్తున్నారని ఆరోపించారు. బోగస్ ఓట్లపై ఆధారాలతో సహా సీఈసీకి అందజేశామని. దీనిపై విచారణ జరిపి బోగస్ ఓట్ల ప్రక్రియలో భాగస్వామ్యులైన ప్రతి ఒక్క అధికారి. వైసీపీ నేతలపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరామన్నారు. దీనికి స్పందిస్తూ తమ ఫిర్యాదుపై ఒకటి రెండు రోజుల్లోనే పోలీసులు. రిటర్నింగ్ అధికారులతో నివేదిక తెప్పించుకుంటామమని. విచారణ జరిపి బాధ్యులపై చర్యలు చేపడతామని సీ ఈ సీ హామీ ఇచ్చారని తెలిపారు. అంతే కాకుండా దొంగ ఓట్లు వేయడానికి వచ్చిన వారిని పోలింగ్ బూత్ లోనే అరెస్ట్ చేసి తగు చర్యలు తీసుకునేలా సంబంధిత రిటర్నింగ్ అధికారులకు తగు సూచనలిస్తామని సీఈసీ చెప్పారన్నారు. సీఈసీని కలిసిన వారిలో తెలుగు మహిళా అధికార ప్రతినిధి కంభంపాటి శిరీష, ఎస్సీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు, కోడూరి అఖిల్. ఎస్సీ సెల్ నాయకులు బొక్కా నాగరాజు, రాంబాబు, సురేష్ తదితరులున్నారు.

# 39వ రోజు ఉత్సాహంగా సాగిన పాదయాత్ర!





మదనపల్లి నియోజకవర్గంలో ఉత్సాహంగా సాగింది. పూలవాండ్లపల్లి క్యాంప్ సైట్ నుంచి పాదయాత్రకు అడుగడుగునా జనం నీరాజనాలు పట్టారు. మార్గమధ్యంలో పాలఏకిరి, బోయ సామాజికవర్గాల ప్రతినిధులు యువనేతను కలిసి తమ సమస్యలను విన్నవించారు. మదనపల్లి రూరల్ చిన తిప్పసముద్రం వద్ద యువనేత పాదయాత్ర 500 కిలోమీటర్లు చేరుకోగానే పార్టీనేతలు, అభిమానులు, కార్యకర్తలు యువనేతను



కలిసి అభినందనలతో ముంచెత్తారు. యువకులు ఆనందంతో కేరింతలు కొట్టారు. పూలవర్షం కురిపించి బాణాసంచా మోతలతో హెూరెత్తించారు. కొత్తవారిపల్లి వద్ద స్థానికులు యువనేతకు ఘనస్వాగతం పలుకగా, కొద్దిసేపు వారితో ముచ్చటించారు. ఎనుమువారిపల్లి భోజన విరామ ప్రాంతంలో చేనేతలు, ముస్లింలతో సమావేశమమై వారి సమస్యలు తెలుసుకున్నారు.



తురకపల్లి వద్ద యువనేతకు అపూర్వ స్వాగతం లభించింది. వెంకటప్ప కొండ వద్ద టిడ్కో గృహాల సముదాయం వద్ద లబ్ధిదారులు యువనేతను కలిసి తమ సమస్యలను విన్నవించారు.

**మాటలు కోటలు సరే.. మెడికల్ కాలేజ్ నిర్మాణం ఎప్పుడు జగన్ రెడ్డి?**

మదనపల్లి రూరల్ ఆరోగ్యవరంలోని మెడికల్ కాలేజ నిర్మాణ ప్రాంతాన్ని యువనేత లోకేష్ పాదయాత్ర దారిలో పరిశీలించి ఆసక్తికరమైన వ్యాఖ్యలు చేశారు. జగన్ రెడ్డి.. నీ మాటలు కోటలు దాటుతున్నాయి.. పనులు మాత్రం



గడప దాటడంలేదు.. పునాది దశ దాటని మదనపల్లె మండలం ఆరోగ్యవరంలోని ఈ మెడికల్ కాలేజ్ పనులే అందుకు నిదర్శనం. 2021 మే 31న నువ్వు వర్చువల్ గా. పాపాల పెద్దిరెడ్డి స్వయంగా వచ్చి పునాది రాయి వేసి 475 కోట్ల రూపాయలతో 30 నెలల్లో పూర్తి చేస్తామని ప్రగల్భాలు పలికారు కదా? ఇప్పటికే 21 నెలలు



పూర్తయ్యాయి.. ఎప్పుడు పనులు మొదలు పెడతారు? ఇంకెప్పుడు అడ్మిషన్లు మొదలుపెడతారు? రోగులకు సేవలు అందిస్తారో కాస్త చెప్తారా ప్లీజ్.. లేదంటే నిన్న సవాల్ విసిరిన రాజంపేట ఎంపీ మిథున్ రెడ్డి గారూ మీరైనా చెప్పండంటూ యువనేత వ్యాఖ్యానించారు.

**నారా లోకేష్‌ను ఎదుట సమస్యలు చెప్పుకున్న పేదలు:**

నా పొలంలో అక్రమమైనింగ్ చేస్తున్నారు

-యువనేతను కలిసిన బాధితుడు మెహబూబ్ బాషా

పాదయాత్ర సందర్భంగా మదనపల్లి రూరల్



వెంకటప్పకొండ వద్ద అక్రమ మైనింగ్ చేస్తున్న ప్రాంతాన్ని యువనేత నారా లోకేష్ పరిశీలించారు. ఈ సందర్భంగా సంబంధిత భూ యజమాని మెహబూబ్ బాషా యువనేతను కలిసి తమ సమస్యను చెప్పుకున్నాడు. నా రెండెకరాల భూమిలో వైసిపి నేతలు దౌర్జన్యంగా గ్రావెల్ తవ్వేస్తున్నారు నేషనల్ హైవే పనుల కోసం అధికారులు ఇష్టానుసారం గ్రావెల్ తవ్వకాలు చేస్తున్నారు. తనకు జరుగుతున్న అన్యాయాన్ని ఆపమని ఎంఆర్‌ఓకు విన్నవించాను. ఆ తర్వాత ఆ భూమే నీకు చెందకుండా చేస్తామని వైసిపి నేతలు బెదిరిస్తున్నారు. ఈ సందర్భంగా లోకేష్ మాట్లాడుతూ... వాస్తవాలు పరిశీలించాక నీ తరపున పోరాడతానని చెప్పారు.





**విద్యుత్ ఛార్జీలు భారంగా మారాయి**

-కొక్కింటి చంద్రం, కుమ్మర వృత్తిదారుడు, చిన్నతిప్పసముద్రం

రోజూ మిషన్ తో కుండలు, పిడతలు తయారు చేస్తాం. టీడీపీ హయాంలో నెలమొత్తం మీద రూ.100 నుండి రూ.110ల విద్యుత్ ఛార్జీలు వచ్చేవి. కానీ ఇప్పుడు రూ.550 నుండి రూ.600 వస్తోంది. ఆదరణ పథకం కింద నాకు చక్రాలు, ఇతర పనిముట్లు వచ్చాయి. కానీ ఇప్పుడు రావడంలేదు. రోజురోజుకూ ఉపాధి తగ్గుతోంది. ఒక్క ఎండాకాలం తప్ప మిగతా సమయంలో పని ఉండటం లేదు. సోలార్ బట్టీలు ఏర్పాటు చేస్తే బాగుంటుందని కోరుతున్నాం.

**భర్త చనిపోయి 7 నెలలైనా పింఛన్ రాలేదు**

**-జి.బాలమ్మ, సీటియం, నేతాజీనగర్**

నా భర్త అనారోగ్యంతో ఏడు నెలల క్రితం చనిపోయారు. నాకు వితంతు పింఛన్ మంజూరు చేయలేదు. అడిగితే రాశాం..వస్తుందని సమాధానం చెప్తున్నారు. కుటుంబ పోషన కష్టంగా మారింది.







# నన్ను దత్తత తీసుకోండి. మీకోసం పోరాడుతా

(మొదటిపేజి తరువాయి)

ఇచ్చారు. యువగళం పాదయాత్రలో భాగంగా మదనపల్లి నియోజకవర్గం ఏనుమువారిపల్లి లో గురువారం చేనేత కార్మికులతో లోకేష్ ముఖాముఖి నిర్వహించారు. ఈ సందర్భంగా చేనేత కార్మికులు పలు సమస్యలను లోకేష్ దృష్టికి తీసుకువచ్చారు. వాటిపై లోకేష్ సానుకూలంగా స్పందించారు. టిడిపి హయాంలో పార్టీ లకు అతీతంగా నేతన్నలందరికి గుర్తింపు కార్డులు అందజేసినట్టు లోకేష్ తెలిపారు. పవర్ లూమ్, చేనేత వస్త్రాలకు తేడా తెలిసే విధంగా లేబిలింగ్ చేయాల్సిన అవసరమున్నదని, అప్పుడే నేతన్న కష్టానికి తగిన ఫలితం వస్తుందని లోకేష్ అభిప్రాయపడ్డారు. చేనేత వస్త్రాలకు ప్రత్యేక బ్రాండ్ క్రియేట్ చేస్తామని జగన్ మోసం చేశాడన్నారు. టిడిపి అధికరంలోకి రాగానే చేనేతకు ప్రత్యేక బ్రాండ్ ఏర్పరచి, మార్కెట్ లింకేజ్ ద్వారా అధిక ఆదాయం వచ్చేలా చేస్తామని చెప్పారు. 50 ఏళ్ళు నిండిన చేనేత కార్మికులు 1.11 లక్షలమందికి రూ2వేలు వంతున పెన్షన్ ఇవ్వటం తో పాటు రూ.111 కోట్ల చేనేత రుణాలను టిడిపి హయాంలో మాఫీ చేసినట్టు వివరించారు. రంగుల సబ్సిడీ రూ.25 కోట్లు, యార్న్ సబ్సిడీ 40 శాతం, పవర్ లూమ్ కి 50 శాతం సబ్సిడీ కోసం రూ.80 కోట్లు ఖర్చుచేసినట్టు తెలిపారు. యార్న్ సబ్సిడీ, కలర్ సబ్సిడీలను వైసీపీ ప్రభుత్వం ఎత్తివేసిందని చెప్పారు. నేత కార్మికులు అందరికీ నేతన్న నేస్తం అన్న జగన్ ఇప్పుడు సొంత మగ్గాలు వున్నవారికే అని మోసం చేస్తున్నారని విమర్శించారు. మదనపల్లి లో 20వేలమంది చేనేత కార్మికులు వుంటే కేవలం నలుగురుకే నేతన్న నేస్తం అందుతున్నదన్నారు. జగన్ పాలనలో 60మంది చేనేత కార్మికులు ఆత్మహత్యలు చేసుకున్నప్పటికి ఒక్క కుటుంబానికీ కూడా న్యాయం జరుగలేదన్నారు. ఆప్కో లో దళారీ వ్యవస్థ పెరిగిపోయిందని, వస్త్రాల కొనుగోలు జరగటం లేదన్నారు. జిఎస్టీ ఎత్తివేయాలని వైసీపీ ఎంపీలు పోరాటం చేయటం లేదని చెప్పారు. ఎంపీ మిధున్ రెడ్డి కనీసం ఒక లేఖ కూడా రాయలేదని, పోరాడలేదని. ఆయనకు ఆఫ్రికాలో వున్న వ్యాపారాలే ముఖ్యమని పేర్కొన్నారు.

**జిఎస్టీ ఎత్తివేస్తాం**

టిడిపి అధికరంలోకి రాగానే చేనేతపై జిఎస్టీ ని ఎత్తివేస్తామని లోకేష్ హామీ ఇచ్చారు. అవసరమైన పక్షంలో అందుకయ్యే వ్యయాన్ని రాష్ట్రప్రభుత్వం ద్వారా చెల్లింపు చేస్తామని చెప్పారు. చేనేత కార్మికులకు గ్రామాలలో హౌస్ కమ్ వర్కింగ్ షెడ్ పద్ధతిలో ఇల్లు నిర్మించి ఇస్తామన్నారు. పట్టణాలలో అంతా స్థలం లభ్యం అయ్యే అవకాశం లేనందున నాణ్యమైన తిడ్కో ఇల్లు నిర్మించి, కామన్ వర్కింగ్ షెడ్ లు నిర్మించి ఇస్తామని చెప్పారు. గతంలో ప్రకటించిన విధంగా పవర్ లూమ్ కు 500 యూనిట్ లు, చేనేత కార్మికులకు 200 యూనిట్ లు విద్యుత్ ను ఉచితంగా అందజేస్తామన్న హామీ కి కట్టుబడి వున్నట్టు తెలిపారు. టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే జీమా, వడ్డీ లేని రుణాలు ఇస్తామన్నారు. నీరుగట్టువారిపల్లే పట్టుచీరలకు ప్రత్యేక బ్రాండ్ క్రియేట్ చేస్తామని జగన్ దానిని విస్మరించారని చెప్పారు. టిడిపి హయాంలో కేంద్ర ప్రభుత్వం సహకారంతో 54 చేనేత క్లస్టర్ లను ఏర్పాటు చేసినట్టు వివరించారు. బీసీల రక్షణ కోసం ప్రత్యేకంగా ఒక చట్టం తీసుకు వస్తామని చెప్పారు.

## ఫిష్ ఆంధ్ర.. ఫినిష్ ఆంధ్ర




పాదయాత్రలో జగన్ మోహన్ రెడ్డి తెచ్చిన కంపెనీలు చూస్తుంటే కళ్లు బైర్లు కమ్ముతున్నాయి. మొన్ననే దేశంలో ఏడా దొరకని సరుకు జగన్ రెడ్డి తయారు చేసే బూమ్ బూమ్, ఆంధ్రా గోల్డ్, ప్రెసిడెంట్ మెడల్ లోడు మీకు చూపించాను. ఈ రోజు మరో జగన్ బ్రెయిన్ చైల్డ్ స్కీమ్ ఫిష్ ఆంధ్ర చూశాను. మదనపల్లె నియోజకవర్గం చిన్న తిప్పసముద్రంలో జగన్ తెచ్చిన ఫిష్ ఆంధ్ర మార్ట్ కి తాళాలు పడి ఫినిష్ అయిపోయింది. రాయలసీమని మేము ఎలక్ట్రానిక్స్-మాన్యుఫ్యాక్చరింగ్ హబ్‌గా తీర్చిదిద్దితే, రాయలసీమకి చేపలు, రొయ్యలు వస్తాయని ఏనాడూ తాను ఊహించలేదని సంభ్రమాశ్చర్యాలకు గురైన జగన్‌రెడ్డి ఫిష్ మార్టులు తెచ్చాడు. చేపల్లేక, అద్దెలు కట్టక అవి ఫినిష్ కూడా అయిపోయాయి. అభివృద్ధి అంటే రంగులు వేసుకోవడం కాదు జగన్ రెడ్డీ!

# పేద బ్రాహ్మణులను ఆదుకుంటాం

నారా లోకేష్ హామీ



టిడిపి అధికారంలోకి రానే పేద బ్రాహ్మణులను అన్నివిధాల ఆదుకుంటామని తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ వెల్లడించారు. యువగళం పాదయాత్రలో భాగంగా మదనపల్లి నియోజకవర్గం పూలవాండ్ల పల్లి విడిది కేంద్రంవద్ద గురువారం బ్రాహ్మణ సేవా సంఘం సమాఖ్య ప్రతినిధులు లోకేష్ ను కలిసి వారి సమస్యల గురించి వివరించారు. టిడిపి హయాంలో రూ.60 కోట్ల మూలధనంతో బ్రాహ్మణ కార్పొరేషన్ ఏర్పాటు చేసి భారతీ విద్యాపథకం, వశిష్టా పోటీ పరీక్షల పథకం, భారతీ విదేశీ మాస్టర్స్ డిగ్రీ పథకం, చాణుక్య ఔత్సాహిక పారిశ్రామికవేత్తల పథకం, గరుడ అంత్యక్రియల పథకం వంటివి సమర్ధంగా అమలుచేశారని సమాఖ్య ప్రతినిధులు వివరించారు. టిడిపి హయాంలో బ్రాహ్మణ కార్పొరేషన్ కు మంజూరు చేసిన రూ.365 కోట్లను నిధులతో పాటు, గత పథకాలన్నింటిని రద్దుచేశారని ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో 60 సంవత్సరాలు నిండిన భార్యాభర్తలు ఇరువురికీ పెన్షన్ ఇస్తే ఇప్పుడు ఒకరికి మాత్రమే ఇస్తున్నారని చెప్పారు. బ్రాహ్మణులు ఎదుర్కొంటున్న సమస్యలను సానుభూతితో పరిశీలించి ఆదుకోవాలని వారు లోకేష్ కు విజ్ఞప్తి చేశారు. వారి సమస్యలపై లోకేష్ సానుకూలంగా స్పందించారు. టిడిపి అధికారంలోకి రాగానేబ్రాహ్మణులు ఎదుర్కొంటున్న సమస్యలన్నింటిని పరిశీలించ గలమని లోకేష్ హామీ ఇచ్చారు. చంద్రబాబు ముఖ్యమంత్రి అయ్యేందుకు మీ వంతు సహకారం అందించాలని వారికి విజ్ఞప్తి చేశారు.

# మైనారిటీలు జైహింద్ అనటం తప్పా ?

(మొదటిపేజి తరువాయి)

ఘనత టిడిపికే దక్కుతుందన్నారు. జగన్ ప్రభుత్వం దానిని నిర్వీర్యం చేసిందని చెప్పారు. వక్ఫ్ ఆస్తులను వైసీపీ నాయకులు కబ్జా చేస్తుంటే వైసీపీ ప్రజాప్రతినిధులు కనీసం ప్రశ్నించటం లేదన్నారు. జగన్ పాలనలో మైనారిటీలపై 46 దాడులు, 10 హత్యలు, జరిగాయని చెప్పారు. పుంగనూరులో 12మంది మైనారిత్యపై అక్రమకేసులు బనాయించి, కొట్టి జైలుకు పంపించారని, అబ్దుల్ సలాం కుటుంబం ఆత్మహత్య చేసుకునేలా చేశారని, ఇబ్రాహీం ను నడిరోడ్డుమీదనే హత్య చేశారని, హజీరా పై అత్యాచారం చేసి హతమార్చి, ఆమె తల్లికి కనీసం పోస్ట్ మార్టం నివేదికా ఇవ్వలేదని, చదువుల తల్లి మిస్బాను వేధించి ఆత్మహత్య చేసుకునేలా చేశారని లోకేష్ వివరించారు. టిడిపి హయాంలో ఇచ్చిన తంజాన్ తోఫా, దుల్హన్ పథకం, విదేశీవిద్య, మస్జిద్, ఈద్గాల అభివృద్ధికి నిధులు వంటి వాటిని వైసీపి ప్రభుత్వం నిర్వీర్యం చేసిందని ఆవేదన వ్యక్తం చేశారు. టిడిపి హయాంలో ఖబర్ స్తాన్ లను అభివృద్ధి చేయటంతో పాటు, ఇమామ్,మౌజమ్ లకు గౌరవవేతనం, ఉర్దూ టీచర్ పోస్టుల భర్తీ, ఉర్దూ యునివర్సిటి ఏర్పాటు, ముస్లిం మహిళలకు ప్రత్యేక మదర్సాలు వంటివి ఏర్పాటు చేసినట్టు లోకేష్ వివరించారు. వక్ఫ్ బోర్డు ఆస్తులను కాపాడటానికి బోర్డుకు జుడీషియల్ అధికారాలు కల్పిస్తామని హామీ ఇచ్చారు. బిజెపితో పొత్తులో వున్న సమయంలోనూ ఏనాడూ మైనారిటీలపై దాడులు జరగలేదని చెప్పారు. టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే మైనారిటీలలో పేదరికం లేకుండా స్వయం ఉపాధి అవకాశాలు కల్పిస్తామన్నారు. ప్రతి నియోజకవర్గంలోనూ ఇండస్ట్రియల్ క్లస్టర్ లను ఏర్పాటు చేసి, వాటిలో ముస్లింలకు భూములు కేటాయించి, వారిని పారిశ్రామిక వేత్తలుగా తీర్చిదిద్దుతామని హామీ ఇచ్చారు. ముస్లిం రిజర్వేషన్‌ల కోసం టిడిపి కట్టుబడి వున్నదని చెప్పారు. కోర్టులో వాదనలు వినిపించేందుకు సైతం వైసీపీ ముందుకు రావటం లేదన్నారు. టిడిపి మాత్రమే సొంత డబ్బుతో మైనారిటీల రిజర్వేషన్ లకోసం పోరాడుతున్నదని చెప్పారు.



# అధికారంలోకి రాగానే టిడ్కో ఇళ్ళు అందజేస్తాం

- లబ్ధిదారులకు నారా లోకేష్ హామీ

టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే అసంపూర్తిగా నిలిచిపోయిన టిడ్కో గృహాలు అన్నింటిని పూర్తిచేసి లబ్ధిదారులకు అందజేస్తామని తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ హామీ ఇచ్చారు. పాపపు సొమ్ముక్తో ఊరికో ప్యాలెస్ కట్టుకున్న జగన్ కు పేదప్రజల గూడు కష్టాలు పట్టకపోవడం విచారకరమన్నారు. యువగళం పాదయాత్రలో భాగంగా మదనపల్లి నియోజకవర్గంలో టిడ్కో గృహాల లబ్ధిదారులు, సిపిఐ ప్రతినిధులతో గురువారం లోకేష్ ను కలుసుకున్నారు. జగన్ ప్రభుత్వానికి కూల్చడం తప్ప నిర్మాణం చేతగాదన్నారు. పేదలు సైతం విలాసవంతమైన ఇళ్ళలో నివశించాలన్నా ఉద్దేశంతో టిడిపి హయాంలో రాష్ట్రవ్యాప్తంగా 166 ప్రాంతాల్లో 3.13 లక్షల గృహాల నిర్మాణం చేపట్టారని చెప్పారు. జగన్ అధికారంలోకి వచ్చాక తాము నిర్మాణాలు ప్రారంభించిన వాటిలో 51వేల ఇళ్లను వివిధ సాకులతో రద్దుచేసిందన్నారు. సిగ్గులేకుండా టిడిపి హయాంలో నిర్మించిన గృహాలకు వైసీపీ రంగులు వేసుకుంటున్నారని విమర్శించారు. టిడిపి హయాంలో చేపట్టిన టిడ్కో ఇళ్ళలో 2 లక్షల ఇళ్ల నిర్మాణం పూర్తయిందని, మిగిలినవి వివిధ దశలలో వున్నాయని కేంద్రప్రభుత్వమే పార్లమెంట్ సాక్షిగా చెప్పిందని వివరించారు.

**ముఖ్యగమనిక**

తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు చేస్తున్న కార్యక్రమాలు ప్రతిరోజు ఈ క్రింద ఈ మెయిల్ ఐడికి పంపించగలరు. చైతన్యరథం పత్రికలో వాటిని ప్రచురించడం జరుగుతుంది. మీరు పంపించే కార్యక్రమాల వివరాలకు ఒక ఫోటో జత చేసి, మీ జిల్లా, నియోజకవర్గం పేరును స్పష్టంగా పేర్కొనగలరు. మీ వార్తలు పంపవలసిన ఈ మెయిల్ ఐడి

crnews.tdp@gmail.com

చైతన్యరథం



ఈడ్పుగల్లులో జరిగిన కెఆర్‌వి ప్రసాద్ రావు మనుమరాలు వివాహానికి హాజరై వధూవరులు రిషి అవినాష్ - తేజస్వినిలను ఆశీర్వదించిన టీడీపీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు, ఆయన సతీమణి భువనేశ్వరి.





# మాటలు కోటలు సరే.. మెడికల్ కాలేజ్ నిర్మాణం ఎప్పుడు జగన్ రెడ్డి?



జగన్ రెడ్డి.. నీ మాటలు కోటలు దాటుతున్నాయి.. పనులు మాత్రం గడప దాటడంలేదు.. పునాది దశ దాటని మదనపల్లె మండలం ఆరోగ్యవరంలోని ఈ మెడికల్ కాలేజ్ పనులే అందుకు నిదర్శనం. 2021 మే 31న నువ్వు వర్చువల్ గా, పాపాల పెద్దిరెడ్డి స్వయంగా వచ్చి పునాది రాయి వేసి 475 కోట్ల రూపాయలతో 30 నెలల్లో పూర్తి చేస్తామని ప్రగల్భాలు పలికారు కదా? ఇప్పటికే 21 నెలలు పూర్తయ్యాయి.. ఎప్పుడు పనులు మొదలు పెడతారు? ఇంకెప్పుడు అడ్మిషన్లు మొదలుపెడతారు? రోగులకు సేవలు అందిస్తారో కాస్త చెప్తారా ప్లీజ్.. లేదంటే నిన్న సవాల్ విసిరిన రాజంపేట ఎంపీ మిథున్ రెడ్డి గారూ మీరైనా చెప్పండి.

# పాలఏకరి విద్యార్థులకు ప్రత్యేక హాస్టల్

- పరిశీలనకు నారా లోకేష్ హామీ



రాయలసీమ ప్రాంతంలో అధికంగా వున్న పాలఏకరి విద్యార్థుల కోసం ప్రత్యేక హాస్టల్ సౌకర్యం కల్పించే అంశాన్ని పరిశీలిస్తానని తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ హామీ ఇచ్చారు. యువగళం పాదయాత్రలో భాగంగా మదనపల్లి నియోజకవర్గంలో పాల ఏకరి సంఘం ప్రతినిధులు గురువారం లోకేష్ ను కలిసి వారి సమస్యలపై విన్నవించారు. వాటిపై లోకేష్ స్పందిస్తూ పాల ఏకరి లకు రేషన్ కార్డులు మంజూరు చేసి అన్నిరకాల సంక్షేమ పథకాలు అందేలా చూడగలమని హామీ ఇచ్చారు. వ్యవసాయ కూలీలుగా జీవిస్తున్న పాల ఏకరిలకు చిరువ్యాపారాలు చేసుకునేందుకు బ్యాంకుల ద్వారా రుణాలు ఇప్పించి ఉపాధి అవకాశాలు కల్పిస్తామని చెప్పారు. కులానికి ఒక కార్పొరేషన్ ఏర్పాటు చేసిన జగన్ కనీసం కుర్చీ కూడా ఇవ్వకుండా బీసీలను తీవ్రంగా అవమానిస్తున్నారని లోకేష్ ఆవేదన వ్యక్తం చేశారు.

# అధికారంలోకి రానే హంద్రీనీవా పనులు పూర్తి చేస్తాం

- నారా లోకేష్ హామీ

టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే హంద్రీనీవా పనులు పూర్తి చేస్తామని తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ వెల్లడించారు. హంద్రీనీవాకు సంబంధించి టిడిపి హయాంలో 80 శాతం పనులు పూర్తి చేస్తే, మిగిలిన 20 శాతం పనులు సైతం పూర్తి చేయటం జగన్‌కు చేతకాలేదని విమర్శించారు.

యువగళం పాదయాత్రలో భాగంగా మదనపల్లి నియోజకవర్గం చిన్నతిప్పసముద్రం లో గురువారం రైతులతో లోకేష్ సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా రైతులు పలు సమస్యలను లోకేష్ దృష్టికి తీసుకెళ్లారు. చిన్నతిప్పసముద్రంలో పెద్ద చెరువు దాదాపు 5వందల ఎకరాలలో విస్తరించి, వెయ్యి ఎకరాల ఆయకట్టు కలిగివున్నదని చెప్పారు. దానిని హంద్రీనీవాకు అనుసంధానం చేస్తే ఏడాదికి రెండుపంటలు పండించుకునే అవకాశం లభిస్తుందన్నారు. దానిపై లోకేష్ సానుకూలంగా స్పందించారు.

సిఎం కు దోచుకోవడం దాచుకోవడం పై వున్న శ్రద్ధ రాయలసీమలో ప్రాజెక్ట్ లపై లేదని లోకేష్ విమర్శించారు. రాయలసీమలో సాగునీటి ప్రాజెక్ట్ ల కోసం టిడిపి హయాంలో రూ. 13 వేల కోట్లు వ్యయం చేస్తే ప్రస్తుత వైసీపీ ప్రభుత్వం కేవలం వెయ్యికోట్లు మాత్రమే వ్యయం చేసిందన్నారు. రైతులు కోరిన విధంగా చిన్నతిప్పసముద్రం చెరువును హంద్రీ నీవాకు అనుసంధానం చేస్తామని హామీ ఇచ్చారు.

# టిడిపితోనే మత్స్యకారుల సంక్షేమం

- నారా లోకేష్ వెల్లడి



మత్స్యకారుల సంక్షేమానికి టిడిపి కట్టుబడి వున్నదని తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ వెల్లడించారు. యువగళం పాదయాత్రలో భాగంగా మదనపల్లి నియోజకవర్గంలో గురువారం పలువురు బెస్త, మత్స్యకార సేవాసంఘం ప్రతినిధులు లోకేష్ ను కలిశారు. వారు ఎదుర్కొంటున్న సమస్యలను లోకేష్ దృష్టికి తీసుకువెళ్లారు. వాటిపై లోకేష్ సానుకూలంగా స్పందిస్తూ మత్స్యకారుల పొట్టకొట్టేలా జగన్ ప్రభుత్వం జీవో నంబరు 217 ను తీసుకువచ్చిందన్నారు. టిడిపి హయాంలో వేట నిషేధ సమయంలో ఆర్థికసహాయం చేటంతో పాటు డీజిల్ సబ్సిడీ ఇచ్చి ఆదుకున్నామని చెప్పారు. మత్స్యకారులకు టిడిపి లో ప్రాధాన్యత వుంటుందని తెలిపారు. కోస్తాలో కొల్లు రవీంద్ర, వనమాడి కొండబాబు వంటివారికి అవకాశాలు కల్పించినట్టు చెప్పారు. రాయలసీమలోనూ మత్స్యకారులకు రాజకీయ ప్రాతినిధ్యం కల్పించే అంశం పరిశీలిస్తామని తెలిపారు. చంద్రబాబు నాయుడును ముఖ్యమంత్రిని చేసేందుకు సహకరించాలని వారికి విజ్ఞప్తి చేశారు.

# సత్యపాల్ కమిటీ నివేదికపై అధ్యయనం

- నారా లోకేష్ వెల్లడి

టిడిపి అధికారంలోకి రాగానే సత్యపాల్ కమిటీ నివేదికను అధ్యయనం చేసి వాల్మీకి, బోయ సోదరులకు న్యాయం చేస్తామని తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ హామీ ఇచ్చారు. ఆ కమిటీ నివేదిక ప్రకారం 2017 డిసెంబరు 15 వ తేదీనాటికి బోయలను ఎస్టీలలో చేర్చాలని కేంద్రప్రభుత్వానికి లేఖ రాసినట్టు చెప్పారు. యువగళం పాదయాత్రలో మదనపల్లి నియోజకవర్గం పూలవాండ్లపల్లిలో గురువారం రాష్ట్ర వాల్మీకి సంఘం ప్రతినిధులు లోకేష్‌ను కలిశారు. ప్రతినిధులు తన దృష్టికి తీసుకువచ్చిన సమస్యలన్నింటిపైనా లోకేష్ సానుకూలంగా స్పందించారు. వాల్మీకి, బోయలకు రాజకీయంగా పెద్దపీట వేసింది తెలుగుదేశం పార్టీ యేనని లోకేష్ తెలిపారు. ఆ సామాజికవర్గానికి చెందిన కాల్వ శ్రీనివాసులుకు మంత్రి, ఎంపీ గా అవకాశం కల్పించామన్నారు. జగన్ అధికరంలోకి వచ్చాక బీసీ కులాలు అన్నింటిని మోసగించారని చెప్పారు.

చైతన్యరథం
https://www.telugudesam.org/

ముఖ్యమంత్రి జగన్ గడచిన నాలుగేళ్ల పాలనలో రాష్ట్రంలో దోచుకున్న సొమ్మును పెట్టుబడులుగా మార్చేందుకే విశాఖలో గ్లోబల్ ఇన్వెస్టర్ సమ్మిట్ నిర్వహించారు. అది గ్లోబల్ సమ్మిట్ కాదు... జె(జగన్) సమ్మిట్.
- బుద్దా వెంకన్న, టీడీపీ నేత



# వైసిపికి ఓటు అడిగే హక్కు లేదు : ఆలపాటి, అజీజ్



వ్యవస్థల పైన నమ్మకం లేని, శాసనమండలి రద్దు చేయాలనుకున్న వారికి ప్రజల ఓట్లతో ఏం పని...? టిడిపి వారు ఏ ఇంటికి వెలుతున్న చిరునవ్వుతో స్వాగతిస్తున్నారని ఆలపాటి, అజీజ్ అన్నారు. నెల్లూరు రూరల్ నియోజకవర్గం పరిధిలోని 24వ డివిజన్ కల్లూరుపల్లి హౌసింగ్ బోర్డు కాలనీ నందు మాజీ బ్రామ్మణ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ తడకపల్లి సుధ ఆధ్వర్యంలో తూర్పు రాయలసీమ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఎన్నికల ప్రచారంలో మాజీ మంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్, నెల్లూరు పార్లమెంట్ టిడిపి అధ్యక్షులు అబ్దుల్ అజీజ్ తెలుగుదేశం పార్టీ జాతీయ క్రమశిక్షణ కమిటీ సభ్యులు గుంటుపల్లి నాగేశ్వరరావు లు పాల్గొన్నారు..ఈ సందర్భంగా ఆలపాటి రాజేంద్రప్రసాద్ మాట్లాడు తూ వైసిపి అభ్యర్థులకు ప్రజలుఓటు ఎందుకు వేయాలని అడిగే పరిస్థితికి వైఎస్ఆర్సిపి ప్రభుత్వం వచ్చిన విషయం చాలా స్పష్టంగా కనిపిస్తుందని అన్నారు. వ్యవస్థల పైన నమ్మకం లేని వారికి, శాసనమండలి వ్యవస్థ రద్దు చేయా లనుకున్న వారికి మా ఓటుతో ఏం పని అని ప్రశ్నించే స్థాయికి ప్రజలు వచ్చారంటే ఇదే నిజమైన మార్పని అన్నారు. వ్యవస్థలను నాశనం చేసే ముద్దాయిలకు. ఓటు వేయమని ప్రజలు తెల్చి చెప్పున్న విషయం అందరూ గమనిస్తున్నామని. ధాత్రుత్వ వ్యక్తిత్వం కలిగిన మంచి మనిషిని అభ్యర్థిగా నిలబెట్టామని తెలుగుదేశం పార్టీ అభ్యర్థికి ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు.

# భూమిరెడ్డిని గెలిపించాలని అనంతపురంలో ప్రచారం



పశ్చిమ రాయలసీమ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో భాగంగా తెలుగుదేశం పార్టీ అభ్యర్థి భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డికి మద్దతుగా ఎన్నికల ప్రచారం అనంతపురం నగరంలోని ఆర్కే నగర్ నందు గవర్న మెంట్ స్కూల్ మరియు ప్రైవేటు స్కూల్ పట్టభద్రులకు. టీచర్లకు భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి గారి బ్యాలెట్ నమూనా అందజేసి, అమూల్యమైన ఓట్లను మొదటి ప్రాధాన్యత ఓటుతో అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. తెలుగు మహిళా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, ఏరియా ఇంచార్జ్ శ్రీమతి స్వప్న ప్రచారం చేశారు. ఈ కార్యక్రమంలో 48వ డివిజన్ అధ్యక్షుడు చాకలి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# పెనుకొండలో ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం



కలిపి.పెద్దమంతూర్.సానిపల్లి.నక్లూరు. గ్రామాల్లో పశ్చిమ రాయలసీమ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల సందర్భంగా పెనుకొండ నియోజకవర్గం పెనుకొండ పట్టణంలోని బాలుర హైస్కూల్, జూనియర్ కాలేజ్, డిగ్రీ కాలేజ్ లో ఉపాధ్యాయులను ప్రగతి స్కూల్ లో పట్టుభద్రులను ఓట్ల తెలుగుదేశం పార్టీ అభ్యర్థి భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డికి మొదటి ప్రాధాన్యత (1) ఓటు వేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి నరసింహులు, తాలుకా కమిటల అధ్యక్షులు చిన్నప్పయ్య, మండల కన్వీనర్ నరహరి, రొద్దం మాజీ సర్పంచ్ తదితరులు పాల్గొన్నారు.



శాసనమండలి రాయలసీమ తూర్పు పట్టభద్రుల నియో జకవర్గ టిడిపి అభ్యర్థి కంచర్ల శ్రీకాంత్‌కు మద్దతుగా పర్చూరు నియోజకవర్గం ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న పార్టీ పరిశీలకురాలు భీమనేని వందనాదేవి.



ప్రొద్దుటూరు తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ జి వి ప్రవీణ్ కుమార్ రెడ్డి ఆదేశాల మేరకు తెలుగుదేశం పార్టీ తెలుగుయువత రాష్ట్ర అధికార ప్రతినిధి నల్లబోతుల నాగరాజు ఆధ్వర్యంలో యూనిట్ ఇంచార్జ్ నల్లబోతుల సుర్యప్రకాష్, పల్ల సాయిరాం, రాఘవ, తాళ్ళమాపురం మధు ప్రొద్దుటూరులోని గాంధీ రోడ్డు నందుగల పట్టభద్రులను కలసి తెలుగుదేశం పార్టీ తరుపున్న పశ్చిమ రాయలసీమ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి గా పోటీ చేస్తున్న భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డిని గెలిపించాల్సిందిగా కోరారు.

## ముఖ్యగమనిక

తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు చేస్తున్న కార్యక్రమాలు ప్రతిరోజు ఈ క్రింది ఈ మెయిల్ ఐడికి పంపించగలరు. చైతన్యరథం పత్రికలో వాటిని ప్రచురించడం జరుగుతుంది. మీరు పంపించే కార్యక్రమాల వివరాలకు ఒక ఫోటో జత చేసి, మీ జిల్లా, నియోజకవర్గం పేరును స్పష్టంగా పేర్కొనగలరు. మీ వార్తలు పంపవలసి ఈ మెయిల్ ఐడి
crnews.tdp@gmail.com



## కంచర్ల శ్రీకాంత్‌ను గెలిపించండి

తూర్పు రాయలసీమ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం లో భాగంగా పెద్దారవీడు మండల క్లస్టర్, యూనిట్ ఇంచార్జి లు మరియు ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించిన యర్రగొండపాలెం నియోజకవర్గ టీడీపీ ఇంచార్జి శ్రీ గూడూరి ఎరిక్షన్ బాబు గారు, తూర్పు రాయలసీమ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల పరిశీలకులు శ్రీ వసంత సత్యనారాయణ గారు పాల్గొన్నారు.



కొత్తచెరువు మండలంలోని బైరాపురం పంచాయతిలో పట్టభద్రుల ఇంటింటికి వెళ్లి పశ్చిమ రాయలసీమ తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థి భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి వేయించి అఖండ మెజార్టీతో గెలిపించవలసినదిగా అభ్యర్థన.

## భూమిరెడ్డిని గెలిపించండి



ప్రొద్దుటూరు నియోజకవర్గ టిడిపి ఇంచార్జ్ జి.వి ప్రవీణ్ కుమార్ రెడ్డి ఆదేశాల మేరకు గాంధీ రోడ్ లో తెలుగుదేశం పార్టీ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి గారికి మీ మొదటి ప్రాధాన్యత ఓటు (1)వేసి, వేయించి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్య క్రమంలో రాష్ట్ర తెలుగు యువత అధికార ప్రతినిధి నల్లబోతుల నాగరాజు, పల్ల సాయిరాం, తాలమాపురం మధు తదితరులు పాల్గొన్నారు.



కనిగిరి నియోజకవర్గంలో వెలిగండ్ల మండలంలోని నాగిరెడ్డి పల్లి, మరపగుంట్ల, కొత్తపల్లిలలో ఎమ్మెల్సీ క్యాంపెన్.

చైతన్యరథం
https://www.telugudesam.org/



విద్యావంతులు ఉద్యోగాలు లేక సతమతమవుతున్నారు. వారి సమస్యలను శాసనమండలిలో ప్రస్తావించి పరిష్కారానికి కృషి చేస్తాను. అందుకు అవకాశం ఇవ్వవలసిందిగా కోరుతున్నాను.
– వేపాడ చిరంజీవిరావు, ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి

## వేపాడ చిరంజీవి రావు గెలుపు కోసం కృషి : గొల్లపల్లి

డాక్టర్. వేపాడ చిరంజీవి రావు గెలుపు కొరకు మాజీమంత్రి గొల్లపల్లి సూర్యారావు, చోడవరం నియోజకవర్గ ఇంచార్జి బత్తుల తాతయ్య నాయుడు, రాష్ట్ర తెలుగు రైతు సభ్యులు గునూరు మల్లు నాయుడు, మాజీ ఎంపిపి గునూరు పెదబాబు, చోడవరం పట్టణంలో అధ్యక్షులు దేవరపల్లి వెంకట అప్పారావు, మాజీ నీటి సంఘం అధ్యక్షులు రేవళ్ల త్రినాథరావు, లీగల్ సెల్ నాయకులు గునూరు లక్ష్మీనారాయణ లు చోడవరం పట్టణంలో బాలికల ఉన్నత పాఠశాల, ప్రభుత్వ జూనియర్ కళాశాల, ప్రభుత్వ డిగ్రీ కళాశాల, ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల, ప్రభుత్వ ఉన్నత పాఠశాల, శ్రీవిజ్ఞాన్ ఉన్నత పాఠశాల, భాష్యం పబ్లిక్



పాఠశాలలను విస్తృతంగా పర్యటించి పట్టభద్రుల శాసన మండలి సభ్యుడిగా తెలుగుదేశం పార్టీ తరపున పోటీ చేయుచున్న వేపాడ చిరంజీవి రావుని అత్యధిక ఓట్ల మెజారిటీతో వెలిపించాలని ఉపాధ్యాయులను పట్టభద్రులను కలసి ఓట్లను అభ్యర్థించారు.

## వేపాడ చిరంజీవికి మద్దతుగా పాలకొండలో ప్రచారం



పాలకొండ నియోజకవర్గం సీతంపేట మండలం సీతంపేట,మల్లి, ముత్యాలు,శంబాం గ్రామ పంచాయ తీల్లో ప్రభుత్వ పాఠశాలలు,కళాశాలలో ఉన్నటివంటి పట్టభద్రులను కలిసి "తెలుగుదేశం పార్టీ బలపరిచిన ఉత్తరాంధ్ర ఎమ్మెల్సీ అభ్యర్థి అయిన వేపాడ చిరంజీవి రావు" కి మొదట ప్రాధాన్యత ఓటు వేసి ఎమ్మెల్సీ గా గెలిపించాలని తెలుపుతూ ఎన్నికల ప్రచారం చేయడం జరిగింది. కార్యక్రమంలో పాలకొండ నియోజకవర్గం ఇంచార్జ్ నిమ్మక జయక్రిష్ణ, మహిళా అధ్యక్షురాలు- బిడ్డిక.దమయంతినాయుడు,మండల అధ్యక్షులు- సవరతోట.ముఖలింగం తదితరులు పాల్గొన్నారు

## భూమిరెడ్డిని గెలిపించాలని వజ్రకరూరులో ప్రచారం



వజ్రకరూరు మండల కేంద్రంలోని మసీద్ స్ట్రీట్, బ్రాహ్మణ వీధి, వడ్డే వీధి, ఎస్సీ కాలనీ, మాల వీధి, చిన్న బావి వీధి, బెస్త వీధి, గరస గడ్డ వీధి, బస్టాండ్ సర్కిల్, లలో ప్రియతమ నాయకులు పీఏసీ చైర్మన్, ఎమ్మెల్యే శ్రీపయ్యావులకేశవ్ సూచన మేరకు టీడీపీ నాయకులు అధ్వర్యంలో పట్టభద్రుల ఓటర్లను ఇంటింటికి వెళ్లి కలిసి "భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డికి మొదటి (1) ప్రాధాన్యత ఓటును వేసి వేయించి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని పట్టభద్రుల ఓటర్లను అభ్యర్థిస్తున్న తెలుగుదేశం పార్టీ నాయకులు. కార్యక్రమంలో మండల కన్వీనర్ నూతేటి వెంకటేష్, తమ్మినేని నాగభూషణం, పార్లమెంట్ కార్యదర్శి కురుబ సుధాకర్,తదితరులు పాల్గొన్నారు.

## విద్యావంతులు వైసిపికి బుద్ధి చెప్పాలి : మాలేపాటి



వైసిపి ఆగడాలు తగ్గించేలా ఎమ్మెల్సీ ఎన్నికల్లో విద్యావంతులు బుద్ధి చెబుతారని మాలేపాటి అన్నారు. గురువారం కావలి తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో కావలి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ మాలేపాటి సుబ్బానాయుడు ఆధ్వర్యంలో పత్రికా విలేకరుల సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశంలో పామర్రు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ వర్ల కుమార్ రాజా పాల్గొన్నారు. ఈ సందర్భంగా నేతలు మాట్లాడుతూ ప్రభుత్వ వైఫల్యాల ను ఎండగట్టాలంటే తెలుగుదేశం పార్టీ అభ్యర్థులను ఈ ఎమ్మెల్సీ ఎన్నికల్లో గెలిపించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని పేర్కొన్నారు. అదేవిధంగా వైసీపీ నాయకుల అరాచకాలు రోజురోజుకీ పెరిగిపోతున్నా యని విద్యావంతుల ఎన్నికల్లో కూడా దొంగ ఓట్లను చేర్పే సంస్కృతి వైసిపి నాయకులకు ఉందని, ఆ విషయం అందరికీ విదితమే అన్నారు. ఈ ఎన్నికల్లో దొంగ ఓట్లను వేసే వారిని ఎట్టి పరిస్థితుల్లో వదిలే ప్రసక్తే లేదని హెచ్చరించారు. అలాంటి ఆలోచన ఎవరికైనా ఉంటే మానుకోవాలని లేనిపక్షంలో కఠినమైన శిక్షలను వారు అనుభవించవలసిందని తెలిపారు. కనీస అర్హత లేని ఏడు ఎనిమిది తరగతుల విద్యార్థులకు డిగ్రీ సర్టిఫికెట్లు ఎలా వచ్చాయో అర్థం కావటం లేదన్నారు. ఓటర్లను అభ్యర్థించే ప్రక్రియను మార్చి ఓటర్లను బెదిరించే ప్రక్రియను మన శాసన సభ్యులు మొదలుపెట్టారని దుయ్యబట్టారు. నిరుద్యోగులు వైసిపి ప్రభుత్వం పై తీవ్ర వ్యతిరేకతతో ఉన్నారని తెలుసుకుని వారిని ప్రలోభాలకి గురి చేస్తే సహించమని తెలిపారు. విద్యా వంతులు వైసిపి వారికి గుణపాఠం తెలిపే రోజులు దగ్గరలో ఉన్నాయని తెలిపారు. ఈ సందర్భంగా విద్యావంతులందరూ ఆలోచించి పట్టభద్రుల తెలుగుదేశం పార్టీ అభ్యర్థి కంచర్ల శ్రీకాంత్, ఉపాధ్యాయ యం.ఎల్.సి అభ్యర్థి లక్కు చిన రమణారెడ్డి గారికి తమ అమూల్యమైన ఓటు వేసి అఖండ మెజారిటీతో గెలిపించాలని కోరారు.

### ముఖ్యగమనిక

తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు చేస్తున్న కార్యక్రమాలు ప్రతిరోజు ఈ క్రింది ఈ మెయిల్ ఐడికి పంపించగలరు. చైతన్యరథం పత్రికలో వాటిని ప్రచురించడం జరుగుతుంది. మీరు పంపించే కార్యక్రమాల వివరాలకు ఒక ఫోటో జత చేసి, మీ జిల్లా, నియోజకవర్గం పేరును స్పష్టంగా పేర్కొనగలరు. మీ వార్తలు పంపవలసి ఈ మెయిల్ ఐడి
crnews.tdp@gmail.com



### భూమిరెడ్డిని గెలిపించండి

యస్.పి.కుంట మండల పరిధిలోని పెడబల్లి, బలిజపల్లి,మేకల చెరువు, ఎదురుదొన,తిమ్మమ్మ మర్రిమాను గ్రామ పరిధిలోని పట్టభద్రులను కలిసి తెలుగుదేశం పార్టీ అభ్యర్థి భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి గారి ని గెలిపించవలసినదిగా ఓటును అభ్యర్థించడం జరిగింది.ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ చంద్రశేఖర్ నాయుడు,మాజీ జడ్పీటీసీ కేపి.అంజినప్ప నాయుడు,ప్రధాన కార్యదర్శి నరసింహులు,మాజీ సర్పంచ్ లు శ్రీరాములు నాయుడు,రామాంజులు ,మండల మైనార్టీ అధ్యక్షుడు అబ్బతుల్లా తదితరులు పాల్గొన్నారు.



### జగ్గయ్యపేటలో అన్న క్యాంటీన్

జగ్గయ్యపేట పట్టణంలో శ్రీరాం తాతయ్య అధ్వర్యంలో నిర్విరామంగా 248 రోజులు గా కొనసాగుతున్న జగ్గయ్యపేట అన్నా క్యాంటీన్. గురువారం కొల్లి సీతాభాయమ్మ పేరున వారి కుమారులైన కొల్లి జయ బాబు, కొల్లి మార్షల్ స్టాలిన్ ,కొల్లి దంటిబాబు వితరణతో అన్నదానం ఏర్పాటు చేసారు. ఈ అన్న దాన కార్యక్రమాన్ని శ్రీరాం రాజగోపాల్ తాతయ్య, శ్రీరాం చినబాబు,కొల్లి జయ బాబు, కొల్లి రమా సుందరి, కొల్లి వీర శ్రీ ఆధ్వర్యంలో ప్రారంభించారు.



పెనుకొండ నియోజకవర్గం గోరంట్ల లోసత్యసాయి జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు పెనుకొండ నియోజకవర్గం ఇంచార్జ్ బికె.పార్థసారథి ఆదేశాలతో పశ్చిమ రాయలసీమ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి "భూమి రెడ్డి రాంగోపాల్‌రెడ్డి ని గెలిపించాలని ప్రచారంలో గోరంట్ల మండలం తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి అశ్వరథరెడ్డి,బి.ఏ.మనోహర్,హరీష్ రెడ్డి,యరబల్లి రాము, నాగరాజు,శ్రీనివాసులు పాల్గొన్నారు

చైతన్యరథం
https://www.telugudesam.org/



ఎన్నికల్లో దొంగ ఓట్లు వేస్తే జైలుకు వెళ్లడం ఖాయం. పశ్చిమ రాయలసీమ ఎమ్మెల్సీ ఎన్నికలు 2024న జరిగే సాధారణ ఎన్నికలకు పునాది కావాలి.

– టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు కింజరపు అచ్చెన్నాయుడు

# లోకేష్ పాదయాత్రతో వైసిపి పతనానికి పునాదులు



తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ యువగళం పాదయాత్ర 500 కిలోమీటర్లు పూర్తయిన సందర్భంగా రాష్ట్ర టిడిపి కార్య నిర్వాహక కార్యదర్శి, ఎన్టీఆర్ ట్రస్ట్ డైరెక్టర్, గుంటూరు పశ్చిమ నియోజకవర్గ టిడిపి నాయకులు మన్నవ మోహనకృష్ణ ఆధ్వర్యంలో గుంటూరు పశ్చిమ నియోజకవర్గంలోని శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. 500 కిలోమీటర్లు పూర్తి కావడంతో 500 కొబ్బరికాయలు కొట్టి మన్నవ మోహన కృష్ణ మొక్కు తీర్చుకున్నారు. అలాగే నారా లోకేష్ పాదయాత్రకు భవిష్యత్తులో కూడా ఎలాంటి ఆటంకాలు లేకుండా జరగాలని కోరుతూ వెంకటేశ్వర స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్య క్రమంలో పెద్ద ఎత్తున నాయకులు, కార్యకర్తలు భారీగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మన్నవ మోహనకృష్ణ మాట్లాడుతూ నారా లోకేష్ పాదయాత్ర తో వైసీపీ పతనానికి పునాదులు పడ్డాయన్నారు. లోకేష్ పాదయాత్ర ప్రజా సమస్యలను పరిష్కరించడానికి నాంది అన్నారు. అన్ని వర్గాల ప్రజలు ఆదరణతో పాదయాత్ర దిగ్విజయం కావడంతో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులకు మతిభ్రమించింది అన్నారు. లోకేష్ పాదయాత్ర విజయవంతం కావడాన్ని జీర్ణించుకోలేని వైసిపి నేతలు అల్లరి మూకలతోను, పోలీసులతోను అడ్డుకోవాలని ప్రయత్నించి వైఫల్యం చెందారన్నారు. చంద్రబాబునాయుడు గారు ముఖ్యమంత్రిగా వున్నప్పుడే వై.ఎస్.జగన్, వై.ఎస్. రాజశేఖరరెడ్డి పాదయాత్ర చేశారు. ఆనాడు చంద్రబాబు గారు కూడా ఇలానే చేస్తే ఆ తండ్రి కొడుకులిద్దరు పాదయాత్ర చేసేవారా అని మన్నవ మోహనకృష్ణ ప్రశ్నించారు. ఈ సందర్భంగా మన్నవ మోహన కృష్ణ ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలు నిర్వహించారు.

# కండ్రిక 64వ డివిజన్‌లో 'ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి'



64వ డివిజన్ కండ్రిక కాలనిలో సెంట్రల్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ బొండా ఉమా ఆదేశాల మేరకు 3వ రోజు డివిజన్ లో ఇదేమి ఖర్మ 64వ డివిజన్ కి కార్యక్రమం నిర్వహించటం జరిగినది. స్థానికప్రజలు వారి సమస్యలు తెలపటం జరిగినది. పారిశుద్ధ్యం అధ్వానంగా ఉందని ,ప్రభుత్వ పథకాలు సరిగా అందడం లేదని వారు తెలియజేయడం జరిగింది ఈ కార్యక్రమం కండ్రిక మెయిన్ రోడ్డు నుండీ ప్రారంభించటం జరిగినది. ఈ కార్యక్రమం లో టిఎన్‌టియుసి రాష్ట్ర ఉపాధ్యక్షులు పరుచూరి ప్రసాద్,జిల్లా టిడిపి ఎస్సీ సెల్ అధికారప్రతినిధి వింజమూరి సతీష్ బాబు, డివిజన్ అధ్యక్షుడు పరసా.అశోక్ , డివిజన్ ఇంచార్జ్ పలగాని శివ, మహిళా అధ్యక్షులు తెల్ల భవానీ ,సెంట్రల్ %ాజ% సెల్ నాయకులు కంకణాల బాబు, మైనార్టీ సెల్ అధ్యక్షులు షేక్ బాబు, శివకోటి చింతయ్య, బొగ్గవరపు విజయ సారథి తదితరులు పాల్గొనటం జరిగినది.

# లోకేష్ పాదయాత్రకు వస్తున్న స్పందనతో వైసిపిలో వణుకు



గురువారం జిల్లా పార్టీ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఐ టీడీపీ రాష్ట్ర కార్యదర్శి తుమ్మల చైతన్య మాట్లాడుతూ యువ నాయకుడు నారా లోకేష్ యువ గళం పాదయాత్ర కుప్పం నుండి మదనపల్లి నియోజక వర్గంలో చిన్న తిప్ప సముద్రం చేరేసరికి 500 కిలోమీటర్ల పాదయాత్ర పూర్తి అయిన సందర్భంగా అక్కడ ఉన్న ప్రజలకు, తెలుగుదేశం పార్టీ నాయకులకు, కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలియజేశారు. లోకేష్ పాదయాత్ర వల్ల అన్ని వర్గాల ప్రజలకు భరోసా కల్పిస్తున్నారని, ముఖ్యంగా యువతకు చంద్రబాబు గారు తిరిగి ముఖ్యమంత్రి అయిన తర్వాత యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభిస్తాయని భరోసా కల్పించడం జరిగిందన్నారు. జగన్ నాలుగు సంవత్సరాల పాలనలో యువత గంజాయికి, డ్రగ్స్ కి బానిసలు అయ్యి పెడదోవ పట్టారని, పత్రి సంవత్సరం జాబ్ క్యాలెండర్ హామీ ని జగన్ రెడ్డి తుంగలో తొక్కాడని, రాష్ట్రానికి పెట్టుబడుల సంగతి దేవుడికి ఎరుక ఉన్న కంపెనీలు రాష్ట్రాన్ని వదిలి పారిపోతున్నారని విమర్శించారు. లోకేష్ పాదయాత్రకు వస్తున్న స్పందన చూసి జగన్ రెడ్డి, వైసీపీ శ్రేణులు భయంతో వనికిపోతున్నారన్నారు. అడుగడుగునా లోకేష్ గారి పాదయాత్రకు ఆటంకాలు సృష్టిస్తూ, పోలీసులు అడ్డం పెట్టుకొని చట్టం వ్యతిరేకంగా ప్రవర్తిస్తున్నారు అన్నారు. మా యువ నాయకుడు లోకేష్ పాదయాత్రకు జగన్ రెడ్డి సహకరిస్తే అది పాదయాత్రని, లేకపోతే ప్రభుత్వం పై దండయాత్రని హెచ్చరించారు. జగన్ రెడ్డి ప్రభుత్వ వైఫల్యాలపై లోకేష్ గారు ప్రశ్నిస్తే సమాధానం చెప్పలేక, వైసీపీ పెయిడ్ ఆర్టిస్టులతో చర్చను పక్కదారి పట్టించడం చేతకాని పాలనకు నిదర్శనం అన్నారు.లోకేష్ గారి పాదయాత్రకు రాష్ట్రంలోని మహిళలు, ప్రజలు, అన్ని వర్గాల వారు మద్దతు తెలుపుతున్నారని అన్నారు.

## ముఖ్యగమనిక

తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు చేస్తున్న కార్యక్రమాలు ప్రతిరోజు ఈ క్రింది ఈ మెయిల్ ఐడికి పంపించగలరు. చైతన్యరథం పత్రికలో వాటిని ప్రచురించడం జరుగుతుంది. మీరు పంపించే కార్యక్రమాల వివరాలకు ఒక ఫోటో జత చేసి, మీ జిల్లా, నియోజకవర్గం పేరును స్పష్టంగా పేర్కొనగలరు. మీ వార్తలు పంపవలసి ఈ మెయిల్ ఐడి

crnews.tdp@gmail.com



## ఇంటింటి ప్రచారం

నగర అధ్యక్షులు ధర్మవరం సుబ్బారావు పార్టీ నేతలతో కలసి 47 , 48 , 49 డివిజన్ లలో ఇంటింటికి తిరిగి తూర్పు రాయలసీమ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి కంచర్ల శ్రీకాంత్ గారిని గెలిపించారని కోరడం జరిగింది. 300ఓట్లు పైగ ఇంటింటికి వెళ్లి వెరిఫికేషన్ పూర్తిచేయడం జరిగింది . ఇవేకాకుండా అందుబాటులో లేని వారిని ఫోన్‌లో అభ్యర్థన చేయడం జరిగింది. గ్రాడ్యుయేట్ ఎన్నికల్లోనూ అక్రమాలకు తెరలేపారు , ఓటరు లిస్టు అపహాస్యం చేసారు. పట్టభద్రుల ఎమ్మెల్సీ స్థానాల్లో వేల సంఖ్యలో బోగస్ ఓట్లు.. నమోదు చేయడమే ఇందుకు నిదర్శనం. ఫేక్ సర్టిఫికేట్ల తో ఓట్లు రాయించడం నీచమైన చర్య. ఇలాంటి వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి . సంక్రాంతికి డిఏ బకాయిలు వస్తాయంటూ ఊదరగొట్టారు. ఉగాది వస్తున్నా వాటికి దిక్కులేదు. ఉద్యోగుల పెండింగ్ బకాయిలు చెల్లించకుండా మాయ మాటలతో మభ్య పెడుతున్న జగన్. ఓట్ల కోసమే చర్చల డ్రామా! మళ్ళీ ఉద్యోగులకు జగన్ మొండి చెయ్యి చూపారన్నారు.



## వెంకటేశ్వర స్వామి దేవాలయానికి డాక్టర్ కోడెల శివరాం వితరణ

కలియుగ దైవం శ్రీ కళ్యాణ వెంకటేశ్వర స్వామి దేవాలయ అభివృద్ధికి సహకరిస్తానని సత్తెనపల్లి తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ నాయకులు, యువనేత డాక్టర్ కోడెల శివరాం స్పష్టం చేశారు. నియోజకవర్గంలోని ముప్పాళ్ళ మండలం కుందురు వారి పాలెం గ్రామంలో గ్రామస్తులంతా కలిసి నిర్మించుకున్న శ్రీ కళ్యాణ వెంకటేశ్వర స్వామి వారి దేవాలయ అభివృద్ధి కోసం ఆలయ కమిటీ నిర్వాహకులు సత్తెనపల్లి తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ నాయకులు యువనేత డాక్టర్ కోడెల శివరామ్ ను గురువారం ఆయన కార్యాలయంలో సంప్రదించారు. ఈ సందర్భంగా యువనేత డాక్టర్ కోడెల శివరాం తన తండ్రి స్వర్గీయ డాక్టర్ కోడెల శివప్రసాదరావు చారిటబుల్ ట్రస్ట్ తరపున 50116/- రూపాయలు ఆలయ అభివృద్ధి నిమిత్తం ఆలయ నిర్వాహకులకు యువనేత డాక్టర్ కోడెల శివరాం అందజేశారు.

చైతన్యరథం
https://www.telugudesam.org/

వైసిపి హయాంలో ఉద్యోగాలు లేక యువత తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నారు. పట్టభద్రుల, నిరుద్యోగుల, ప్రైవేటు ఉద్యోగుల సమస్యలను శాసనమండలిలో వినిపిస్తా
-కంచర్ల శ్రీకాంత్, తూర్పు రాయలసీమ ఎమ్మెల్సీ అభ్యర్థి



# ఓటుతో విద్యావంతులు వైసిపి ప్రభుత్వానికి బుద్ధి చెప్పాలి



ప్రకాశం జిల్లా, అర్ధవీడు మండలం, నాగులవరం గ్రామంలో తూర్పు రాయలసీమ ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో భాగంగా టీడీపీ ఎమ్మెల్సీ అభ్యర్థి కంచర్ల శ్రీకాంత్ చౌదరి కి మద్దతుగా గిద్దలూరు టీడీపీ ఇంచార్జ్ ముత్తుముల అశోక్ రెడ్డి, ఎమ్మెల్సీ ఎన్నికల పరిశీలకులు ఎం.ధారు నాయక్ గ్రామంలో ఇంటింటికి తిరిగి గ్రాడ్యుయేట్ ఓటర్లను, విద్యావేత్తలను కలుసుకొని తమ మొదటి ప్రాధాన్యత ఓటును కంచర్లకు వేసి గెలిపించాలని కోరారు. మార్చి 13వ తేదీన జరిగే ఎమ్మెల్సీ ఎన్నికల్లో వైసీపీ పాలనలో మోసపోయిన నిరుద్యోగ యువత, ప్రభుత్వ ఉద్యోగులు పాల్గొని తమ ఓటు ద్వారా వైసీపీ ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెప్పాలన్నారు.ఈ కార్యక్రమంలో మండల టీడీపీ అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శి, క్లస్టర్ ఇంచార్జ్, యూనిట్ ఇంచార్జ్ లు, మరియు వివిధ అనుబంధ కమిటీల నాయకులు, టీడీపీ ముఖ్య నేతలు పాల్గొన్నారు.

# నంబులపులకుంట మండలంలో ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం



కదిరి టీడీపీ ఇంచార్జ్ కందికుంట వెంకటప్రసాద్ సూచనల మేరకు ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం నంబుల పులకుంట మండలంలో వెలిచలమల, వెస్ట్ నడింపల్లి, గౌకనపల్లి,తూర్పు నడింపల్లి, మర్రికొమ్మదిన్నే, పి. కొత్తపల్లి, పెద్దబల్లి పంచాయతీ లోని గ్రామాలలో నిర్వహించారు. ప్రచారంలో బాగంగా తెలుగుదేశం పార్టీ బలపరిచిన పశ్చిమ రాయలసీమ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేయాలని పట్టబద్రులైన ఓటర్లను అభ్యర్థించారు.ఈ కార్యక్రమంలో కదిరి నియోజక వర్గం ఎమ్మెల్సీ ఎన్నికల పరిశీలకులు పెందుర్తి శ్రీనివాస్ . జిల్లా అధికార ప్రతినిధి లిబండారు మనోహర్ నాయుడు మండల కన్వీనర్ చంద్రశేఖర్ నాయుడు, క్లస్టర్ ఇంఛార్జి దండే రవి,మాజీ జెడ్పీటీసీ అంజినప్ప నాయుడు, నరసింహులు, శ్రీరాములు నాయుడు,గంగిరెడ్డి,రెడ్డప్ప, విజయ్ కుమార్ యాదవ్, హనుమంత్ రెడ్డి,సుబ్బారెడ్డి, మహేశ్వర్ రెడ్డి, నగేష్,సురిశేకర్ నాయుడు,హరి,అక్కులప్ప, మద్దేపల్లి రవి, వేణుగోపాల్ రెడ్డి,దండే గంగశేకర్,ఈశ్వరయ్య మలికార్జున నాయుడు తదితరులు పాల్గొన్నారు.

# భూమిరెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించండి



భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి తరఫున 5 వ క్లస్టర్ లో ప్రచారం నిర్వహించిన తెలుగుదేశం పార్టీ నాయకులు. పశ్చిమ రాయలసీమ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో భాగంగా తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో డిఆర్ కాలనీ, గోకుల్ నగర్‌నందు పర్యటించి బ్యాలెట్ నమూనాలో ఒకటి సంఖ్యలో భూమిరెడ్డి రాంగోపాల్‌రెడ్డి పేరు పక్కన గడుల్లో ఒకటి సంఖ్య వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని పట్టుబద్రులను అభ్యర్థించారు. ఈ కార్యక్రమం లో పట్టణ అధ్యక్షులు డీఈ రమేష్ కుమార్ సీనియర్ నాయకులు నెట్టప్ప క్లస్టర్ ఇంచార్జి ప్రెస్ వెంకటేష్ యూనిట్ ఇంచార్జిలు మురళి దేశాయ్, సునీల్, మహేష్, రాష్ట్ర మహిళా కార్యదర్శి పరిమళ,తెలుగుదేశం నాయకులు వడ్డే నవీన్ అంజి, మంగేష్ ఐటీడీపి శ్రీనివాసులు నాయుడు రాఘవేంద్ర, తిరుపతియ్య తదితరులు పాల్గొన్నారు

# టిడిపిలోకి పలువురు వైసిపి నాయకుల చేరిక



మడకశిర నియోజకవర్గం, మనురు పంచాయతీ ఉప్పిడి పల్లి గ్రామంలోని లక్ష్మీనారాణప్ప,రామచంద్రప్ప, మంజునాథ్,మారుతీ,ఓబులేసు, హనుమంతప్ప, పలు వురు వైసిపి నాయకులు మడకశిర తెలుగుదేశం పార్టీ కార్యాలయం బాలాజీ నగర్‌లో మాజీ ఎమ్మెల్సీ, గుండుమల తిప్పేస్వామి ఆధ్వర్యంలో టిడిపిలోకి చేరడం జరిగింది. ఈ సందర్భంగా వారిని పసుపు కండువా తో సాదరంగా పార్టీలోకి ఆహ్వానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ శ్రీనివాసమూర్తి, మండల అధ్యక్షులు లక్ష్మినారాయణ తెలుగుదేశం పార్టీ పట్టణ అధ్యక్షులు మనోహర్, క్లస్టర్ ఇంచార్జ్ నరేశ్ కన్నా, కల్లుమర్రి నాగరాజు, ప్రధాన కార్యదర్శి కోట్ల రంగేగౌడ, నియోజకవర్గ డాక్టర్ సెల్ అధ్యక్షుడు కృష్ణమూర్తి, మనూరు ఆనంద స్వామి, నరసింహమూర్తి, పార్లమెంట్ కో ఆర్డినేటర్ వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యగమనిక

తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు చేస్తున్న కార్యక్రమాలు ప్రతిరోజు ఈ క్రింది ఈ మెయిల్ ఐడికి పంపించగలరు. చైతన్యరథం పత్రికలో వాటిని ప్రచురించడం జరుగుతుంది. మీరు పంపించే కార్యక్రమాల వివరాలకు ఒక ఫోటో జత చేసి, మీ జిల్లా, నియోజకవర్గం పేరును స్పష్టంగా పేర్కొనగలరు. మీ వార్తలు పంపవలసి ఈ మెయిల్ ఐడి
crnews.tdp@gmail.com



## వింజమూరులో ఇంటింటి ప్రచారం

తూర్పు రాయలసీమ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి శ్రీకాంత్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని మాజీ ఎమ్మెల్యే బొల్లినేని వెంకట రామారావు ఓటర్లను కోరారు. గురువారం ఆయన వింజమూరు పట్టణంలో ఇంటింటికి తిరిగి ఓటర్లను ఓట్ల అభ్యర్థించారు. ఈ సందర్భంగా వింజమూరు జడ్పీటీసి గణపం బాలకృష్ణారెడ్డి ని కలిసి కంచర్ల శ్రీకాంత్ గెలుపుకు సహకరించాలని ఆయనను కోరారు.



## పొదిలిలో ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం

మార్కాపురం నియోజకవర్గంలోని పొదిలి పట్టణంలో తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థి డాక్టర్ కంచర్ల శ్రీకాంత్‌కి మద్దతుగా పొదిలి పట్టణంలోని 20 వ వార్డులో ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు ముల్లా ఖుద్దూస్, క్లస్టర్ ఇంచార్జి కాటూరి దినబాబు,టిఎన్ఎస్ఎఫ్ గౌస్ బాషా,మాజీ వార్డు సభ్యులు జ్యోతి మల్లికార్జునరావు, మాజీ ఎంపీటీసీ నరసింహారావు, మొహమ్మద్, బొడ్డు సుబ్బయ్య పట్టణ తెలుగుదేశం నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.




## దోర్నాలలో ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం

తూర్పు రాయలసీమ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో భాగంగా దోర్నాల మండల తెలుగుదేశం పార్టీ కార్యాలయం లో క్లస్టర్, యూనిట్ ఇంచార్జి ల సమావేశం నిర్వహించిన యర్రగొండపాలెం నియోజకవర్గ టీడీపీ ఇంచార్జి శ్రీ గూడూరి ఎరిక్షన్ బాబు గారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఒంగోలు పార్లమెంట్ అధ్యక్షులు డా. నూకసాని బాలాజీ, తూర్పు రాయలసీమ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల పరిశీలకులు శ్రీ వసంత సత్యనారాయణ గారు పాల్గొన్నారు

చైతన్యరథం

https://www.telugudesam.org/



> ఎమ్మెల్సీ ఎన్నికల్లో దొంగ ఓట్లతో గెలవాలని వైసిపి ప్రయత్నిస్తున్నది. అటువంటి దుర్మార్గమైన ఆలోచనలను పట్టభద్రులైన ఓటర్లు తిప్పికొట్టాలని కోరుతున్నాను.
> – భూమిరెడ్డి రాంగోపాల్‌రెడ్డి, పశ్చిమ రాయలసీమ ఎమ్మెల్సీ అభ్యర్థి

# కమలాపురంలో ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం




నిరుద్యోగ యువత, పట్టభద్రుల ఓటర్లంతా భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డికే మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని యూనిట్ ఇంచార్జ్, చిన్నచెప్పలి టిడిపి నాయకుడు రామ్మోహన్ రెడ్డి, తెలుగు యువత మండల అధ్యక్షుడు ఎర్రబల్లి చిన్న సుబ్బారెడ్డి కోరారు. టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు పుత్తా నరసింహారెడ్డి ఆదేశాల మేరకు కమలాపురం మండలం చిన్న చెప్పలి, నసంతపురం, లేటపల్లి, వెంకటాపురం, పొడదుర్తి,ఎర్రబల్లె కొత్తపల్లె గ్రామాలలోని పట్టభద్రుల ఓటర్లను ఇంటింటికి వెళ్లి తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థి భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు (1) వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. రామ్‌గోపాల్ రెడ్డి గెలుపుతోనే నిరుద్యోగ యువతకు మంచి భవిష్యత్తు ఉంటుందని ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభిస్తాయని చెప్పారు.

## ముఖ్యగమనిక

తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు చేస్తున్న కార్యక్రమాలు ప్రతిరోజు ఈ క్రింది ఈ మెయిల్ ఐడికి పంపించగలరు. చైతన్యరథం పత్రికలో వాటిని ప్రచురించడం జరుగుతుంది. మీరు పంపించే కార్యక్రమాల వివరాలకు ఒక ఫోటో జత చేసి, మీ జిల్లా, నియోజకవర్గం పేరును స్పష్టంగా పేర్కొనగలరు. మీ వార్తలు పంపవలసి ఈ మెయిల్ ఐడి

crnews.tdp@gmail.com

# భూమిరెడ్డిని గెలిపించాలి



సత్యసాయి జిల్లా హిందూపూరం మండలం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ గారి ఆదేశాల మేరకు హిందూపురం తెలుగుదేశం పార్టీ బలపరిచిన ఎమ్మెల్సీ అభ్యర్థి భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డికి మొదటి ప్రాధాన్యతగా ఓటు వేసి వేయించి గెలిపించాలని హిందూపురం మండలం చౌలురు గ్రామ పంచాయతీలో ప్రచారం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు క్లస్టర్ 2 ఇంభార్జి ప్రదీప్ కుమార్ అధ్వర్యంలో సత్యసాయి జిల్లా కార్యనిర్వాహక కార్యదర్శి ఆదినారాయణ, మాజీ ఎంపీపీ నర్సింహులు , మాజీ సర్పంచ్ శ్రీరమప్ప , మాజీ ఎంపీటీసీలు అంజి,ప్రకాష్,అంజి, నాయకులు చిన్న వీరప్ప ,ఉమాశంకర్ రెడ్డి ,మదవ గోపాల్ రెడ్డి,గోపాల్ రెడ్డి,ఆంజనేయులు,గంగన్న, పవన్,తెలుగు యువత మండల అధ్యక్షులు నాగరాజ్, ఐటిడిపి శివ,చౌలూరు పార్టీ నాయకులు కార్యకర్తలు కార్యక్రమంలో పాల్గొన్నారు.



## భూమిరెడ్డికి మద్దతుగా ప్రచారం

పశ్చిమ రాయలసీమ పట్టభద్రుల టిడిపి ఎమ్మెల్సి అభ్యర్థి భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డికి మద్దతుగా మండల టిడిపి నాయకులు గురువారం ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా శనిగలగూడూరు, నాగిరెడ్డిపల్లి, సూరేపల్లి, నాయకునిపల్లి గ్రామాల్లో ప్రచారం నిర్వహించారు. ఈ సదర్భంగా టిడిపి జిల్లా కార్య నిర్వహక కార్యదర్శి సుదర్శన్ నాయుడు మాట్లాడుతూ పట్టబద్రుల సమస్యలపై గళం విప్పే రాంగోపాల్ రెడ్డికి ఓటు వేయాలని కోరారు. గత టిడిపి ప్రభుత్వంలో నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు ఇచ్చామని, మరొక్కసారి అవకాశం ఇస్తే ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని టిడిపి నాయకులు తెలిపారు.

# భూమిరెడ్డిని గెలిపించాలని పెండ్లిమర్రిలో ప్రచారం



పశ్చిమ రాయలసీమ పట్టభద్రుల నియోజకవర్గ ఎమ్మెల్సీ అభ్యర్థి భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డికి మద్దతుగా కమలాపురం నియోజకవర్గ ఇన్చార్జి శ్రీ పుత్త నరసింహారెడ్డి ఆదేశానుసారము పెండ్లిమర్రి మండలం కొత్త సంగటిపల్లి, పెళ్లిమర్రి గ్రామపంచాయతీల యందు అలాగే పెండ్లిమర్రి ప్రభుత్వ ఆఫీసుల యందు పట్టభద్రులను అలాగే పట్టబద్రులు అయినటువంటి ప్రభుత్వ అధికారులను ఆఫీసులకు వెళ్లి మీ పవిత్రమైన ఓట్లు వేసి వేయించి అత్యధిక మెజార్టీతో గెలిపించవలసినదిగా కోరారు. ఈ కార్యక్రమంలో యూనిట్ ఇన్చార్జి రఘునాథ రెడ్డి గారి ఆధ్వర్యంలో మండల పార్టీ అధ్యక్షులు సంగటి గంగిరెడ్డి మల్లేశ్వర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



కడప పట్టణం, సెయింట్ జోసెఫ్ స్కూల్‌లో గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం నిర్వహించి, తెలుగుదేశం పార్టీ బలపరచిన పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి అఖండ మెజారిటీతో గెలిపించాలని ఓటర్లను కోరుతున్న పొలిట్ బ్యూరో సభ్యులు ఆర్.శ్రీనివాస రెడ్డి.

# సీమ గళాన్ని వినిపించే భూమిరెడ్డిని మండలికి పంపుదాం



ప్రశ్నించే వ్యక్తికి ఓటు వేసి గెలిపించి మన రాయలసీమ సమస్యలను మండలిలో వినిపించేందుకు పంపుదామని టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే ఉన్నం హనుమంతరాయ చౌదరి పిలుపునిచ్చారు. గురువారం అనంతపురం జిల్లా కళ్యాణదుర్గం పట్టణంలోని బాలికల ఉన్నత పాఠశాలలో పట్టణ, మండల అధ్యక్షులు శర్మాస్, గోళ్ళ వెంకటేశులు ఆధ్వర్యంలో విరామ సమయంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే ఉన్నం మాట్లాడుతూ ఉపాధ్యాయులు తప్పకుండా తెలుగుదేశం పార్టీ పశ్చిమ రాయలసీమ అభ్యర్థి భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డికి వేయాలని అభ్యర్థించారు. కార్యక్రమంలో మాజీ మార్కెట్ యార్డు చైర్మన్ పాపంపల్లి రామాంజనేయులు,మాజీ శ్రీశైలం దేవస్థానం ట్రస్ట్ బోర్డు మెంబర్ ఆర్డీ శివశంకర్, మాజీ జడ్పీటీసీ కొల్లాపురప్ప, మాజీ సర్పంచు గోవిందరెడ్డి, మల్లిపల్లి నారాయణ, తెలుగుయువత పార్లమెంట్ కార్యదర్శి రామ్మూర్తి నాయుడు, పాలబండ్ల రామన్న, వెంకటేశులు, టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



పామిడి మండలం కట్టుకిందపల్లి గ్రామానికి చెందిన రంగనాయకులు గౌడ్ హార్ట్ సర్జరీ చేయించుకున్నారని తెలుసుకున్న గుంతకల్లు నియోజకవర్గం ఇంచార్జ్,మాజీ శాసన సభ్యులు జితేంద్ర గౌడ్ గురువారం రంగనాయకులు గౌడ్ స్వగృహానికి వెళ్లి పరామర్శించి ,ఆరోగ్య పరిస్థితులు అడిగి తెలుసుకొని, ధైర్యంగా ఉండాలని తెలియజేయడం జరిగింది. తలారి మస్తానప్ప, సిమెంట్ నారాయణ,సూర్య నారాయణ,గడిగే కదిరప్ప, బోలె శ్రీనివాసులు,ఆనంద్ బాబు, రవినాథ్ గౌడ్,రమేష్ నాయక్, మల్లి తదితరులు పరామర్శించారు.

చైతన్యరథం
https://www.telugudesam.org/



బలుగు కుక్కల నీచత్వానికి నిదర్శనమిది. వంగలపూడి అనిత మీద టిడిపి రాష్ట్ర అధ్యక్షుడు షోకాజ్ నోటీసు ఇచ్చినట్టు ఫోర్జరీ లేఖ సృష్టించడం ఏం జగన్ ఇదేనా మీ రాజకీయం.

– నారా లోకేశ్, టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి

## శ్రీకాంత్‌ను గెలిపించండి: జనార్ధన్



ఎమ్మెల్సీ అభ్యర్థి కంచర్ల శ్రీకాంత్‌ను గెలిపించాలని టిడిపి నేత దామచర్ల జనార్దన్ కోరారు.
తూర్పు రాయలసీమ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్ల ప్రచారంలో భాగంగా ఒంగోలు నగరంలోని 43వ డివిజన్ నందు పర్యటించి దామచర్ల జనార్ధన్ గారు ఓట్లు అభ్యర్థించారు. ఈ నెల 13న జరగనున్న తూర్పు రాయలసీమ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో కలిసి తెలుగుదేశం పార్టీ అభ్యర్థి డాక్టర్ కంచర్ల శ్రీకాంత్ గారికి మొదటి ప్రాధాన్యత ఓటు వేయాలని అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## భూమిరెడ్డిని గెలిపించండి



మైదుకూరు నియోజకవర్గం టీడీపీ ఇంచార్జ్ మరియు టీటీడీ మాజీ చైర్మన్ పుట్టా సుధాకర్ యాదవ్ ఆదేశాల మేరకు మైదుకూరు మున్సిపాలిటీ లోని 11 మరియు 12 వ వార్డుల నందు మాచునూరు సుబ్బరాయుడు మరియు రాకెట్ రఫీ ఇంటింటికి ప్రచారం నిర్వహించారు. అమూల్యమైన ఓటును వేసి వేయించి భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డిని గెలిపించాలని శాసనమండలి అభ్యర్థిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను కోరారు. ఈ కార్యక్రమంలో మాచూనూరు పుల్లయ్య కానాల వెంకటేశ్వర్లు, మాచునూరు సునీల్, బద్రి పీరియ్య, షేక్ నూర్, నాగేష్ మరియు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మహిళా దినోత్సవ వేడుకలు



యర్రగొండపాలెం పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడులకు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీకి విశిష్ట సేవలు అందిస్తున్న తెలుగుదేశం పార్టీ మహిళా నాయకురాలు రమణమ్మ, మరియు మహిళలకు సన్మానం చేశారు. యర్రగొండపాలెం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ శ్రీ గూడూరి ఎరిక్షన్ బాబు గారు మరియు తెలుగుదేశం పార్టీ నాయకులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# వైసిపి నుండి పలువురు టిడిపిలో చేరిక



మడకశిర నియోజకవర్గం, మనురు పంచాయతీ ఉప్పిడిపల్లి గ్రామంలోని పలువురు మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి ఆధ్వర్యంలో గురువారం టిడిపిలో చేరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుతోనే రాష్ట్రం అభివృద్ధి జరుగుతుందని భావించి వైసిపి పార్టీని వీడి టిడిపి పార్టీలో చేరినట్లు తెలిపారు. పార్టీలో చేరిన వారిలో లక్ష్మీనారాణప్ప, రామచంద్రప్ప, మంజునాథ్, మారుతీ, ఓబులేసు, హనుమంతప్ప, పలువురు వైసిపి నాయకులు ఉన్నారు. వీరిని మాజీ ఎమ్మెల్సీ గుండుమల చెప్పే స్వామిపార్టీ కండువా కప్పి టీడీపీలోకి ఆహ్వానించారు.

## టిడిపి తోనే బీసీ సాధికారత



రాష్ట్రంలో బిసి వర్గాల సంక్షేమం సాధికారత తెలుగుదేశం పార్టీ వల్లనే సాధ్యమని మాజీమంత్రి బీసీ సాధికారిక కమిటీ రాష్ట్ర అధ్యక్షులు కొల్లు రవీంద్ర అన్నారు. బుధవారం కర్నూల్ నగరంలోని శ్రీ శంకరాను డిగ్రీ కళాశాల ఉపాధ్యాయులతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం నుంచి బీసీలు ప్రత్యేక స్థానం కల్పించింది అన్నారు. గత తెలుగుదేశం ప్రభుత్వంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ కాపు మైనార్టీలకు విదేశాల్లో చదువుకునే అవకాశాన్ని టిడిపి కల్పించిందని సోమిశెట్టి వెంకటేశ్వర్లు అన్నారు. తెలుగుదేశం పార్టీ ఎన్నికల్లో బలపరుస్తున్న అభ్యర్థిని ఆదరించాలని టీజీ భరత్ విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ బీటీ నాయుడు, కోడుమూరు నియోజకవర్గ ఇన్‌చార్జి ఆగిపోగు ప్రభాకర్, వై నాగేశ్వర యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

**నూతన వాల్మీకి సాధికార కమిటీ**

కర్నూలు నగరంలోని జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో కొల్లు రవీంద్ర నేతృత్వంలో కర్నూలు పార్లమెంటు నూతన వాల్మీకి సాధికార కమిటీని గురువారం ప్రకటించారు. కన్వీనర్ గా ఆలూర్ నియోజకవర్గానికి చెందిన భాస్కర్ వెలమకూరు, సభ్యులుగా నరసింహ, రాఘవేంద్ర, బసవరాజ్, బోయ మారెప్ప, వెంకట్రెడ్డి, రంగస్వామి నాయుడు, బి విరేష్, బీటీ పవన్ కుమార్, ముని నాయుడు, గోపాల్ నాయుడు, రామకృష్ణ, రాజశేఖర్, నరసింహులను నియమించారు.

## తెలుగుదేశం పార్టీ కార్యాలయం ప్రారంభం

ప్రజల సమస్యలను పరిష్కరించడానికి వారికి అందుబాటులో ఉండే ఓ వేదిక అవసరమని ప్రముఖ సామాజిక వేత్త సీనియర్ తెలుగుదేశం నాయకుడు మామిడి గోవిందరావు అన్నారు. గురువారం మెలియాపుట్టి మండల కేంద్రంలో తెలుగుదేశం పార్టీ కార్యాలయాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పార్టీ కార్యకలాపాలు ఒక ఎత్తు అయితే, గత 12 సంవత్సరాలుగా ప్రజా సేవలో ఉన్నానని తెలియజేశారు ప్రజలకు సేవ చేయడమే ముఖ్యంగా ముందుకు వెళుతున్నట్లు ఆయన తెలిపారు. అందులో భాగంగానే నియోజకవర్గ వ్యాప్తంగా మండల కేంద్రాల్లో కార్యాలయాలను ఏర్పాటు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. కార్యాలయాల ద్వారా ప్రజలు సమస్యలను తన దృష్టికి తీసుకురావచ్చు అని అన్నారు. సహాయం చేయడంలో రాజకీయాలు చూడనని ఆయన అన్నారు. తెలుగుదేశం పార్టీ తరపున పాతపట్నం నియోజకవర్గం లో ఎమ్మెల్యేగా పోటీ చేయడం తప్పదని తెలిపారు. కార్యక్రమంలో ఆయనతోపాటు పట్టుపురం ఎంపీటీసీ ప్రతినిధి సంబాల, సనపల తిరుపతిరావు, చాపర శ్రీ కరుణ, పైల కూర్మా రావు తదితరులు పాల్గొన్నారు.

## భూమిరెడ్డిని గెలిపించండి

టీడీపీ బలపరచిన పశ్చిమ రాయలసీమ పట్టభద్రుల అభ్యర్థి భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరుతూ ఎమ్మిగనూరు పట్టణంలో మాజీ శాసనసభ్యులు 25వ వార్డు టీడీపీ ఇంచార్జి ఉప్పర రవి కుమార్ గురువారం ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో 25వ వార్డు ఇంచార్జ్ ఉప్పర రవి కుమార్, పూర్ణ, వీరేష్, గిడ్డయ్య, చిన్న హనుమంతు తదితరులు పాల్గొన్నారు.

## సవితమ్మ ఆధ్వర్యంలో గర్భిణీ స్త్రీలకు పౌష్టిక ఆహారం



శ్రీసత్యసాయి జిల్లా పెనుకొండ నియోజకవర్గం పెనుకొండ మండలంలోని గుట్టూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వద్ద, సోమందేపల్లి మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వద్దకు చికిత్స నిమిత్తం విచ్చేసిన గర్భిణీ లకు పౌష్టిక ఆహారం, భోజన వసతిని టిడిపి నాయకురాలు సవితమ్మ ఆధ్వర్యంలో కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి వైద్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

# సంపాదకీయం

పార్టీ పాటలు

## బడుగుల సంక్షేమం ఉత్తుత్తి మాటే

బడుగు బలహీన వర్గాలకు అంత చేస్తున్నాం. ఇంత చేస్తున్నామని వైసిపి ప్రభుత్వం చెప్పటం ప్రకటనలకే పరిమితమైపోయింది. అవి అమలులోకి వచ్చేటప్పటికి నేతి బీరకాయ చందంలా తయారయ్యాయి. రాష్ట్రంలో జగన్ సర్కార్ అవలంబిస్తున్న విధానాల వల్ల ఎస్సీ ఎస్టీ సామాజిక వర్గాలకు తీరని అన్యాయం జరుగుతోంది. సామాజికంగా వెనుకబాటు గురవుతున్న ఎస్సీ, ఎస్టీ వర్గాల వారిని వారి జనాభా దామాషా ప్రకారం వారికి నిధులు కేటాయించాలి. ఇతర వర్గాలతో అభివృద్ధి సూచీలో ఉన్న వ్యత్యాసం తగ్గించడం కోసం ఉద్దేశించిన ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ కు 2013లో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం చట్టబద్ధత కల్పించింది. ఇది రెండు రాష్ట్రాలకు వర్తిస్తుంది. దీని ప్రకారం మారిన జనాభా ప్రాతిపదికన ఎస్సీ, ఎస్టీలు వారికి దామాషా ప్రకారం వార్షిక బడ్జెట్లో నిధులు కేటాయిస్తారు. కానీ ఆంధ్రప్రదేశ్‌లో అధికారంలో ఉన్న వైసీపీ సర్కార్ తన ప్రాధాన్యత పథకాకాలకు మళ్ళించి వాటిని ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ ఖర్చుల్లో చూపించడం వల్ల దళిత, గిరిజన వారికి అవసరమైన పథకాలు నిర్లక్ష్యానికి గురవుతున్నాయి. దళిత, గిరిజనులు ఓటు బ్యాంకుగా మాత్రమే చూస్తున్న రాజకీయ పార్టీలు వారి అభ్యున్నతి ఉద్దేశించిన చట్టాల విషయంలో మరింత శ్రద్ధతో వ్యవహరించవలసిన అవసరం ఉంది. వైసీపీ సర్కార్ నిధులను చట్టం ఉద్దేశించిన నిబంధనల ప్రకారం ఖర్చు చేయడంలో అలక్ష్యం వహిస్తుందనడంలో ఎటువంటి సందేహం లేదు. జగన్ తన మానస పుత్రిక నవరత్నాలకు సబ్ ప్లాన్ నిధులను మళ్లించి వాటిని ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ ఖర్చుల్లో చూపించడం దారుణమని చెప్పాలి. ఈ కారణంగా ఈ అట్టడుగు వర్గాలకు విద్య, వైద్యం, గృహ నిర్మాణం, వ్యక్తిగత మరుగుదొడ్లు, తాగునీటి కల్పన, రోడ్డు సౌకర్యాలు వంటి వాటి విషయంలో పూర్తిగా న్యాయం జరగడం లేదు. గతంలో ఇచ్చిన స్వయం ఉపాధి పథకాలను ప్రస్తుత వైసిపి సర్కార్ కొనసాగించకపోవడంతో నిరుద్యోగ యువతకు ఉపాధి దొరక్క ఇబ్బందులు పడుతున్నారు. గిరిజన ప్రాంతాల్లో నేటికీ రోడ్లు లేని తండాలు అనేక ఉన్నాయి. అక్కడ సరైన ఆసుపత్రులు లేక సకాలంలో వైద్యం అందని పరిస్థితి నెలకొని ఉంది. విద్యా విషయంలోను వారికి తీరని అన్యాయం జరుగుతుందననడంలో ఎటువంటి సందేహం లేదు. ఈ రకమైన చర్యలను తీసుకునేందుకు ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ పటిష్ట అమలుకు ఉద్దేశించిన జిల్లా మానిటరింగ్ కమిటీలు ఏర్పాటుతో పాటు సంబంధిత సమావేశాలు నిర్వహించడంలో జగన్ సర్కార్ ఏ మాత్రం శ్రద్ధ చూపడం లేదు. అంతే కాకుండా అధికారులతో ఎప్పటికప్పుడు సమీక్షించి దళిత, గిరిజన వర్గాల అవసరాలను తెలుసుకొని వాటి కావాల్సిన కార్యాచరణ ప్రణాళికన రూపొందించేందుకు ఉద్దేశించిన నోడల్ ఏజెన్సీల ఏర్పాటు. ఎస్సీ, ఎస్టీ స్టేట్ కౌన్సిల్, హై లెవెల్ వర్కింగ్ గ్రూప్ ఏర్పాటు వంటి విషయాలను వైసీపీ సర్కార్ ఏ మాత్రం పట్టించుకోకపోవడం శోచనీయం. త్యాగమూర్తుల ఉద్యమాల ఫలితంగా ఏర్పడ్డ ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ చట్టం నిరుపేద దళిత గిరిజనులకు అక్కరకు వచ్చేలా ఆలోచన చేయవలసిన అవసరం ఉంది. అనాదిగా వ్యవస్థీకృతంగా ఉన్న అణచివేతలను వెనుకబాటుతనాన్ని పారదోలెందుకు ప్రణాళికాబద్ధంగా చర్యలు తీసుకోవాల్సిన వైసిపి ప్రభుత్వం వాటిని విస్మరించటం బాధాకరం. తక్షణమే ఉప ప్రణాళికకు సంబంధించిన నిబంధనలను అనుసరించి అందుకు తగ్గ వ్యవస్థ వ్యవస్థలను ఏర్పాటు చేసి వాటిని పటిష్టంగా అమలు చేయాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉంది.

## విద్యా దీవెనలో జగన్ దగా



బొండా ఉమామహేశ్వరరావు
టిడిపి పొలిట్ బ్యూరో సభ్యుడు

పేదవారి చదువుకు అయ్యే ఖర్చునంతా భరిస్తామని జగన్ 2019 ఎన్నికల మ్యానిఫెస్టోలో హామీనిచ్చి మాట తప్పారని, మడమ తిప్పారని టిడిపి పొలిట్ బ్యూరో సభ్యుడు బొండా ఉమామహేశ్వరరావు ఒక ప్రకటనలో ఆరోపించారు. గత 4 ఏళ్లల్లో 4 విడతల ఫీజ్ రీయంబర్స్ మెంట్ చెల్లించకపోవడం వల్ల విద్యార్థులు, తల్లిదండ్రులు అవస్థలు పడుతున్నారని అన్నారు. బీటెక్ 4వ ఏడాది విద్యార్థులకు 8వ సెమిస్టర్ ఏప్రిల్ 24తో ముగుస్తోందని, ప్రభుత్వం వీరికి ఒక్క విడత ఫీజు చెల్లించలేదని, చదువును పూర్తి చేసుకున్న యాజమాన్యాలు సర్టిఫికేట్లు ఇవ్వకపోవడంతో విద్యార్థులు ఉద్యోగాలకు దూరం అవుతున్నారని విమర్శించారు. ఫీజులు చెల్లించమని విద్యార్థులకు నోటీసులు పంపుతున్నారని, అంతేకాకుండా పరీక్షలు రాసేందుకు హాల్ టిక్కెట్లు ఇవ్వడం లేదన్నారు. అమ్మా పెట్టదు, అడుక్కు తిన్నివ్వదు అన్న విధంగా 2.50 లక్షల ప్రభుత్వ ఉద్యోగాలు భర్తీ చేయకుండా, ప్రైవేట్ ఉద్యోగాలు చేసుకోనివ్వకుండా విద్యార్థుల జీవితాలతో ఆటలాడుతున్నారని ఎద్దేవా చేశారు.

చంద్రన్న ప్రభుత్వం 16 లక్షల మంది విద్యార్థులకు ఫీజ్ రీయంబర్స్ మెంట్ అందిస్తే జగన్ ప్రభుత్వం కేవలం 11 లక్షల మందికి, అదీ విడతల వారీగా అందిస్తుందన్నారు. అంటే దాదాపు 5 లక్షల మంది బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ విద్యార్థులకు విద్యను దూరం చేశారని, ఇది దగా దీవెన కాకుండా విద్యా దీవెన ఎలా అవుతుందన్నారు.

2023-24కి సంబంధించి ఇంత వరకు మొదటి త్రైమాసికం ఫీజులను జగన్ చెల్లించలేదని, ఫిబ్రవరి 28న చెల్లిస్తామని ప్రకటించింది మరో మార్చి 7కి వాయిదా వేసిందన్నారు. ఇప్పుడు మళ్లీ ఎప్పటికి వాయిదా వేస్తుందో తెలియని పరిస్థితి అన్నారు. పీజీ విద్యార్థులకు ఫీజ్ రీయంబర్స్ మెంట్ ను రద్దు చేశారని, విడతల వారీగా అమలు చేసే విద్యా దీవెనకు 4 విడతలకు రూ.20 కోట్లు చొప్పున 4 ఏళ్లల్లో దాదాపు రూ.80 కోట్లు జగన్ అవినీతి పత్రికకు ప్రజాధనం దోచిపెట్టారని ఆరోపించారు.

## ఎమ్మెల్సీ ఎన్నికల్లో వైసిపి దొంగ ఓట్ల దందా?

ఓటు అత్యంత విలువైనది.అమూల్యమైనది. ఆ అమూల్యమైన ఓటు అర్హులకు మాత్రమే దక్కాలి. అనర్హులు ఓటర్లయితే అయోగ్యులు,అవినీతి పరులు అందలమెక్కుతారు. అది ప్రజాస్వామానికి పెను ప్రమాదం.పెద్దల సభగా చెప్పబడే పవిత్రమైన శాసన మండలికి జరుగుతున్న ఎన్నికల ప్రక్రియలో తీవ్రమైన అక్రమాలు చోటుచేసుకోవడం ఆందోళనకరం. శాసనమండలి ఎన్నికల్లో ఎలాట్కటైనా గెలిచి ప్రజలు, ఉద్యోగులు,పట్టభద్రులు తమ వెంటే వున్నారని చెప్పుకొనేందుకు అధికార పార్టీ నాయకులు అడ్డదార్లు తొక్కడం, అక్రమాలకు పాల్పడడం ప్రజాస్వామ్యానికి ప్రమాదకరం. రాష్ట్రంలో మూడు పట్టభద్రుల, రెండు ఉపాధ్యాయ నియోజక వర్గాలకు 13-3-2023 న ఎమ్మెల్సీ ఎన్నికలు జరుగుతున్నాయి. ఈ ఎన్నికల పక్రియ ఆసాంతం అక్రమాల పుట్ట అని చెప్పాలి. గ్రామ, వార్డు సచివాలయ వాలంటీర్లను ఎన్నికల ప్రక్రియలో వినియోగించరాదని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి స్పష్టమైన ఉత్తర్వులిచ్చినా లెక్క చెయ్యకుండా పట్టభద్రుల నియోజకవర్గాల్లో ఐదవ తరగతి చదివిన వారిని, దుకాణంలో పని చేసే వ్యక్తులను ఉపాధ్యాయ నియోజకవర్గాల్లో ఓటర్లుగా నమోదు చేయించడం వంటి ఎన్నో అక్రమాలు జరిగినట్లు సమాచారం. అనర్హుల ఓట్లు నమోదు చేయాలంటూ డిఇఓలపై అధికార పార్టీ పెద్దలు ఒత్తిడి తేవడం, అందుకు అంగీకరించని వారిపై బదిలీ జులుం ప్రయోగించడం వంటి చర్యలకు పాల్పడ్డారు. ఏ విద్యాసంస్థలోనూ పని చెయ్యని వారి కోసం నకిలీ ఐడెంటిటీ కార్డులను తయారు చేయించినట్లు సమాచారం. గ్రామ, వార్డు సచివాలయ కార్యదర్శులను, వాలంటీర్లను మండలి ఎన్నికల్లో భాగస్వాములు చేయరాదని ఎన్నికల కమిషన్ స్పష్టమైన ఆదేశాలిచ్చినా, ఓటర్ల నమోదుకు వారినే యథేచ్ఛగా వినియోగించారు. వారిపై ఒత్తిడి చేసి, లక్ష్యాలు నిర్ణయించి దొంగ ఓటర్లను యథేచ్ఛగా నమోదు చేయించింది అధికార పార్టీ వైసిపి.ఎమ్మెల్సీ ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా వైసిపి దొంగ ఓట్ల దందా సాగించింది. అధికారంలో వున్నవారు ప్రజలకు తాము చేసింది ఏమిటో చెప్పుకొని ఓట్లు అడగడం సహజం.కానీ జగన్ ప్రభుత్వం దొంగ ఓట్లతో గెలిచి మా సంక్షేమం చూసి ప్రజలు ఓట్లు వేశారని చెప్పుకోవాలని చూస్తున్నారు. జగన్ రెడ్డి ఫిలాసఫీనే మోసం,దగా.ఎమ్మెల్సీ ఎన్నికల్లో గెలిచేందుకు వైసిపి విచ్చల విడి ప్రలోభాల జాతరకు తెగబడుతున్న తీరు ప్రజాస్వామ్య వాదులను నిచ్చేష్టులను చేస్తుంది. అన్ని అడ్డదారులు తొక్కుతూ లంచ్ బాక్సుల మొదలు, వెండి భరిణెలు, ఖరీదైన సెల్‌ఫోన్‌ల వంటి ప్రలోభాల సంగతి చెప్పనక్కరలేదు. ఓటుకు నోటు,బిరియానీలు, మందు పార్టీలు వంటి ప్రలోభాలతో పంచాయతీ ఎన్నికల నుంచి అసెంబ్లీ, పార్లమెంటు ఎన్నికల వరకూ సాగించిన ప్రలోభాల జాతర నేడు మండలి ఎన్నికల్లోనూ అదే జాతర సాగిస్తున్నది అధికార పార్టీ వైసిపి.మొదట అనర్హులను ఓటర్ల జాబితాలో చేర్చేందుకు తమ అధికారాన్ని వినియోగించారు. ఉపాధ్యాయ నియోజకవర్గాల్లో బోధన అంటేనే తెలియని వారిని, పట్టభద్రుల నియోజకవర్గాల్లో పదో తరగతి కూడా పాస్ కాని వారిని ఓటర్లుగా నమోదు చేయించారు. ఉదాహరణకి కడపలో ఒక ప్రయివేటు పాఠశాలలో 12 మంది ఉపాధ్యాయులుంటే, ఆ పాఠశాల పేరిట 40 మందిని ఓటర్లుగా నమోదు చెయ్యడం ప్రభుత్వ అక్రమాలకు అద్దం పడుతుంది.ఒక వైపు కొన్ని గంటల వ్యవధిలోనే వేలాది ఓట్లు చేర్పించేయడం.రాజకీయ అర్హులైన పట్టభద్రులు, ఉపాధ్యాయుల ఓట్లు నమోదు చేయకుండా తిరస్కరించడం, అనర్హులకు ఓటు హక్కు కల్పించడం వంటి అక్రమాలు చోటుచేసుకుంటున్నారాష్ట్ర ఎన్నికల అధికారి మీనా మీనమేషాలు లెక్కిస్తున్నారు. మరో వైపు మద్యం దుకాణాల్లో పనిచేసే సూపర్ వైజర్లు, సేల్స్‌మెన్‌కు ఇప్పటికే మెసేజ్‌లు పంపి వైసీపీకే ఓట్లు వేయాలని, అంతేకాదు ఒక్కో ఉద్యోగి వారి సమీప గ్రామాల్లోని ఐదుగురు గ్రాడ్యుయేట్లను గుర్తించి, వారితో కూడా వైసీపీకి ఓట్లు వేయించాలని అన్ని ఎక్సైజ్ సర్కిళ్ల పరిధిలోని సిబ్బంది మౌఖిక ఆదేశాలు ఇచ్చినట్లు సమాచారం.అలా చెయ్యక పోతే రానున్న రోజుల్లో పలురకాల ఇబ్బందులు తప్పవని ఉద్యోగులను హెచ్చరించినట్లు సమాచారం. ఎమ్మెల్సీ ఎన్నికల్లో పట్టభద్రులు, టీచర్లు తమకు ఓటు వేస్తారన్న నమ్మకం లేని ప్రభుత్వం ఈ విధమైన తప్పుడు మార్గాలను ఎంచుకొన్నట్లు అర్థం అవుతుంది.అధికారపార్టీ అక్రమాలను, చట్ట ఉల్లంఘనలను రాతపూర్వకంగా, మౌఖికంగా పలు ప్రతిపక్షాలు, ప్రజా సంఘాలు ఎన్నికల కమిషన్‌కు నివేదించినా తగిన విధంగా స్పందించకపోవడం బాధ్యతా రాహిత్యం.ప్రతిపక్షాల ఫిర్యాదులపై ఎన్నికల కమిషన్ తగు చర్యలు తీసుకోకపోవడంతో అధికారపార్టీ వైసిపి శ్రేణులు మరింత బరి తెగించే ప్రమాదం లేక పోలేదు.కావునా ఇప్పటికైనా రాష్ట్ర ఎన్నికల కమిషన్ జోక్యం చేసుకుని ఎన్నికల్లోఅధికార పార్టీ అక్రమాలను,అధికార దుర్వినియోగాన్ని అడ్డుకోకపోతే ప్రజాస్వామ్యం పరిహాసం అవుతుంది.



నీరుకొండ ప్రసాద్

ప్రజావాణి

చైతన్యరథం

https://www.telugudesam.org/



డిల్లీలో 100కోట్ల లిక్కర్ స్కాం అంటూ కేసులు అరెస్టులు. మరి ఏపీలో జరుగుతున్న వేలకోట్ల లిక్కర్ దోపిడీపై చర్యలేవి? పాలసీ ముసుగులోనే 4వేలకోట్ల స్వాహా. అస్మదీయుల సరుకు.. నాసిరకం బ్రాండ్లు. కమిషన్ ఇస్తేనే బయటి బ్రాండ్లు.
-దేవినేని ఉమామహేశ్వరరావు, మాజీ మంత్రి

# గ్లోబల్ సమ్మిట్ కాదు జె సమ్మిట్: వెంకన్న

విశాఖలో జగన్ నిర్వహించింది గ్లోబల్ సమ్మిట్ కాదు జె సమ్మిట్ అని టీడిపి నేత బుద్దా వెంకన్న ఆరోపించారు. స్థానిక టీడిపి కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. జగన్ విశాఖలో ఉన్నంత కాలం ఉత్తరాంధ్ర వాసులకు కంటిమీద కునుకు లేదన్నారు. ఎక్కడ, ఎవరి భూములు దోచుకుంటారనే భయంతో నిద్ర పోలేరని విమర్శించారు. నాలుగేళ్ల పాలనలో దోచుకున్న ధనాన్ని పెట్టుబడులు రూపంలో మార్చడానికే ఈ సమ్మిట్ అని విమర్శించారు. దోచుకున్న భూముల్ని స్వంతం చేయడానికే ఈ జె సమ్మిట్ సమ్మిట్ కి వందల కోట్లు ఖర్చు చేశారు. ఆ ఖర్చులో కూడా కొట్టేయడమే జగన్ లక్ష్యమన్నారు. ఇలాంటి వాటిలో జగన్ మైండ్ మాస్టర్ మైండ్ అని వైస్సార్ మృతికి రిలయన్స్ కారణమని గతంలో ప్రచారం చేశారని. ఇపుడు అదే రిలయన్స్ అధినేతతో సహవాసం చేయడం సిగ్గుచేటన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో జగన్ కి గుణపాఠం చెప్పాలని పట్టభద్రులు ఎదురుచూస్తున్నారన్నారు. అందులో



ముందు వరుసలో టీచర్లున్నారు ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాలకు బెదిరింపులు మొదలుపెట్టారని. ఎవరికి భయపడాల్సిన పరిస్థితి లేదు గతంలో జగన్‌కు విజయవాడలో బీఆర్టీఎస్ రోడ్డులో టీచర్లు తమ సత్తా చూపారన్నారు. వచ్చే ఎమ్మెల్సి ఎన్నికల్లో అదే స్పూర్తితో వైసీపీని ఓడించాలని పిలుపునిచ్చారు. ఎమ్మెల్సీ ఎన్నికలు సెమి ఫైనల్ ఈ సెమి ఫైనల్ ఎన్నికల్లో జగన్ కు బుద్ధి చెప్పాలని డిమాండ్ చేశారు.

## నన్నపనేని మృతి పార్టీకి తీరని లోటు: నక్కా ఆనందబాబు



చేబ్రోలు మండలం నారాకోడూరు గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, చేబ్రోలు మండల పార్టీ మాజీ అధ్యక్షులు నన్నపనేని కోటేశ్వరరావు (57) సంస్మరణ (పెదకర్మ) గురువారం నారా కోడూరు లో జరిగింది. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ పొలిట్ బ్యూరో , మాజీ మంత్రి నక్కా ఆనందబాబు పాల్గొని కోటేశ్వరరావు చిత్రపటానికి పూలమాలలువేసి నివాళులర్పించారు. అనంతరం ఏర్పాటు చేసిన సభలో పాల్గొని కోటేశ్వరరావు అకాల మరణం తెదేపాకు తీరనిలోటని ఆయన చేసిన సేవలను కొనియాడారు. కార్యక్రమంలో మండల పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# మేధావుల మౌనం సమాజానికి తీరని లోటు

కుప్పం టీడీపీ కార్యాలయంలో గురువారం తెలుగుదేశం పార్టీ నాయకులు విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో కుప్పం నియోజకవర్గ ఇంచార్జ్ పీఎస్ మునిరత్నం, పార్టీ ఎన్నికల అబ్జర్వర్ రాజేష్ మాట్లాడుతూ. టీడీపీ అభ్యర్థి కంచర్ల శ్రీకాంత్ అఖండ మెజారిటీతో గెలిపించాలని పట్టభద్రులకు విజ్ఞప్తి చేశారు. అన్నివర్గాలవారు ఈ ప్రభుత్వం బాధితులేనని, ప్రభుత్వం రాష్ట్రాన్ని పూర్తిగా అప్పులపాలు చేసిందని, సమాజంపై అవగాహన వున్నా పట్టుబద్రులు, ఉద్యోగస్థులు ఒక మంచి నిర్ణయం తీసుకొని ఈ ప్రభుత్వానికి బుద్ధి చెప్పాలని అన్నారు. సమాజంలో ప్రజా వ్యతిరేకత నడుస్తోంది, ఎమ్మెల్సీ ఎన్నికలే ప్రభుత్వానికి బుద్ధి చెప్తాయని తెలియచేశారు. గత ఎమ్మెల్సీ ఎన్నికల్లో 14వేలు ఓట్లు చెల్లుబాటు కాలేదు. కుప్పంలో కొన్ని నకిలీ ఓటర్లు ఉన్నారని మాకు సమాచారం ఉంది. టీచర్లు ఐడి కార్డులను ఉపయోగించి నకిలీ ఓటర్లు ఉన్నారన్న



సమాచారం అందిందని పేర్కొన్నారు. మేధావుల మౌనం సమాజానికి తీరని లోటును మిగలిస్తుంది, వాలంటీర్లు జాగ్రత్తగా నడుచుకోవాలి. ప్రజా ధనాన్ని జీతాలుగా తీసుకుంటున్నారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో రాజ్ కుమార్, సత్యేంద్రశేఖర్, ప్రేమ్ కుమార్ నాలుగు మండలాల నాయకులు పాల్గొన్నారు.

## తణుకులో 150 వ రోజు ఉచిత అన్న క్యాంటీన్ అన్నదానం



తణుకు పట్టణంలో టీడీపీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న అన్న క్యాంటీన్ పేదల కడుపు నింపుతుంది. తణుకు మాజీ ఎమ్మెల్యే ఆరిమిల్లి రాధాకృష్ణ ఆధ్వర్యంలో దాతల సహకారంతో నడుపుతున్న క్యాంటీన్లో గురువారం 150వ రోజు తణుకు పట్టణంలోని పేదలు వృద్ధులు కార్మికులు వికలాంగులు వచ్చి భోజనాలు చేశారు. అన్నదానం చేసిన వారికి కృతజ్ఞతలు తెలిపి వెళ్లారు. ఈ ఏర్పాట్లను టీడీపీ నాయకులు పరివేక్షించారు.

# విశాఖ సమ్మిట్ అంతా బోగస్ : వర్మ



విశాఖ సమ్మిట్ చాలా విచిత్రంగా ఉందని, వైసిపి అధికారం చేపట్టి 4 ఏళ్ళు అయినా నిద్ర పోయిందా అని మాజీ ఎమ్మెల్యే, రాష్ట్ర అధికార ప్రతినిధి వర్మ విమర్శించారు. పిఠాపురం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎన్నికలు ముందు స్టంట్ గా ఈ సమ్మిట్ హడావడిగా ఏర్పాటు చేసారని అన్నారు. 13 లక్షలు కోట్లు పెట్టుబడులతో 340 ఒప్పందాలు చేసుకున్నట్లు హితవు పలికారు. ఎన్టీపీసీ 2,35,000 కోట్లు పెట్టుబడులతో 77 వేలు ఉద్యోగాలని చెప్పి అంటున్నారు. దీనిపై సీఎం జగన్ ప్రకటన చేసి కేవలం 7వేలు ఉద్యోగాలయినా ఇవ్వగలరా? అసలు మూలధనం లేని కంపెనీలు కోసం కడప జిల్లాలో 450 ఎకరాలు కేటాయింపని, జలవిధ్యుత్ ప్లాంటుకు 1000 మెగావాట్లు, దీనికోసం 400 ఎకరాలు మరియు కల్యగుంట్లలో 3500 ఎకరాలు ఇవ్వన్నియూ కూడా భూములను దారాదత్తం చేసి సొమ్ములను కాజేయడానికే, కంపెనీలకు మూలధనం లేని వాటి కోసం వేల ఎకరాలు ఇవ్వడం వెనుక పెద్ద స్కామే ఉందని విమర్శించారు. అదాని కంపెనీ సంక్షోభంలో కలదని, ఈ కంపెనీపై జుడ్యుషియాల్ లో ఎంక్వయిరీ నడుస్తుందని, ఆరోపణలు కూడా వస్తున్నాయని, ఈ కంపెనీ పై అంతర్జాతీయ పరంగా కూడా నిపుణులు ఆర్థికంగా, బలంగా లేదని కూడా విమర్శలు వచ్చాయని, అదాని పెట్టుబడులు పెడతున్నారంటే ఎవరు నమ్ముతారని అన్నారు. అదే విధముగా కొన్ని కంపెనీలు కూడా అప్పులు కోసం దేశాలు వెంటా పడతున్నాయని, మీరు చేసుకున్న కంపెనీలు అన్నియూ కూడా ఆర్థికంగా, బలంగా ఎక్కడ కూడా మూలధనం లేనివని, నిర్మాణం చేపట్టలేని కంపనీలని ఈ సందర్భంగా విమర్శించడం జరిగినది. గౌరవ చంద్రబాబునాయుడు కియా మోటార్స్, 2500 కోట్ల రూ.లతో అమర్ రాజాకు పర్మిషన్ చంద్రబాబు గారు కలిపిస్తే వారిని జగన్ రెడ్డి ప్రభుత్వం డబ్బులు కోసం బెదిరించడం జరిగిందని, అది కూడా తెలంగాణకు పోయిందని అన్నారు. లాలు గ్రూప్స్ కోసం 2వేల కోట్ల రూ.లు పెట్టుబడులు తీసుకువస్తే, పనులు మొదలు పట్టే సమయానికి వారిని బెదిరించి వెనక్కి పంపించేసారని, అదే విధముగా హీరో హెూండా, సెలకాన్, క్లౌడ్ సిటీ మొదలైన ఇవ్వన్నింటిని కూడా మా హయాంలో పరిశ్రమలు తీసుకురావడం జరిగింది. జగన్‌కి సత్తా ఉంటే ఎన్టీపీసీ కంపెనీతో 7వేలు అయిన ఉద్యోగాలు కలిపిస్తామని ఒక ప్రకటన ఇవ్వమని సవాలు విసిరారు. రాష్ట్రంలో 175 నియోజకవర్గ ఎమ్మెల్యేలు సమ్మిట్ కోసం డప్పులు కొట్టుకుంటున్నారని, రాష్ట్రంలో ఎక్కడ కూడా అభివృద్ధికి నోచుకోలేదని, అప్పులు తెచ్చుకోడానికే చూస్తున్నారు తప్పితే రాష్ట్ర ప్రజలు కోసం అసలు ఆలోచించడం లేదని అన్నారు.

## రాంగోపాల్ రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేయండి



తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు అచ్చెన్నాయుడు, బద్వేల్ మాజీ శాసన సభ్యురాలు విజయమ్మ, యువనేత రితీష్ రెడ్డి ఆదేశాల మేరకు ఈనెల 13వ తారీకు జరగనున్న ఎమ్మెల్సీ ఎన్నికలలో పశ్చిమ రాయలసీమ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థిగా తెలుగుదేశం పార్టీ బలపరిచిన భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డిని గెలిపించాలని టిడిపి నాయకులు ఎస్.ఎం భాష కోరారు. స్థానిక కార్యాలయంలో గురువారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వం ఏర్పడి నాలుగు సంవత్సరాలు కావస్తున్న ఖాళీ ఉద్యోగాలు భర్తీ చేయలేకపోయారని అన్నారు. నిరుద్యోగులకు ఉద్యోగ, ఉపాధ్యాయ అవకాశాలు పొందాలంటే శాసనమండలిలో వారి గొంతుక వినిపించాలంటే యువత ఉద్యోగ ఉపాధి పట్ల అవగాహన కలిగిన భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి ని గెలిపించుకోవడం ద్వారా సాధ్యమవుతుందని, కావున మొదటి ప్రాధాన్యత ఓటు వేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ ఎం భాష, సిరాజుద్దిన్, మస్తాన్, జాఫర్ హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

చైతన్యరథం

https://www.telugudesam.org/

క్రీడలు ప్రపంచ దేశాల మధ్య సత్సంబంధాలు పెంపొందడానికి దోహదపడతాయి. అందుకనే పురాతన కాలం నుంచి క్రీడా సంప్రదాయం కొనసాగుతున్నది. ఆటగాళ్లు కూడా క్రీడా స్ఫూర్తికి దోహదపడేటట్లు మసలుకోవాలి.

– నరేంద్ర మోడీ, ప్రదానమంత్రి



# లేఖ రాసిన నేతల రాష్ట్రాల్లోనే జవాబు విపక్షాల లేఖకు బీజేపీ దీటైన అస్త్రం



ప్రత్యర్థులపై దాడులతో దర్యాప్తు సంస్థలను దుర్వినియోగం చేస్తున్నారని ఆరోపిస్తూ ప్రధాని నరేంద్ర మోదీకి ప్రతిపక్ష పార్టీలు లేఖ రాయడంతో కంగుతిన్న బీజేపీ తొమ్మిది రాష్ట్రాల్లో వరుస విలేకరుల సమావేశాల ద్వారా తిప్పికొట్టాలని నిర్ణయించింది. ఢిల్లీ, పంజాబ్, జమ్మూ కశ్మీర్, మహారాష్ట్ర, బెంగాల్, కేరళ రాష్ట్రాలకు చెందిన విపక్షనేతలు ఆదివారం ప్రధాని మోదీకి లేఖ రాశారు. ఆ ప్రతిపక్ష నేతల సొంత రాష్ట్రాలోనే ప్రెస్ మీట్‌లు ఏర్పాటు చేసి లేఖలకు ధీటైన జవాబిచ్చేందుకు బీజేపీ సంసిద్ధవుతోంది. లేఖలపై సంతకాలు చేసిన వారిని విచారణకు భయపడే అవినీతి నేతలుగా చూపాలన్నది బీజేపీ వ్యూహమని సంబంధిత వర్గాలు చెబుతున్నాయి. ఢిల్లీ ఎంపీ మనోజ్ తివారీ ఈ ఇంటరాక్షన్‌లలో మొదటిది రాజధానిలో నిర్వహించారు. ఇతర రాష్ట్రాలకు సంబంధించి సువేందు అధికారి (బెంగాల్), సంజయ్ జైస్వాల్ (బీహార్), బ్రిజేష్ పాఠక్ (ఉత్తరప్రదేశ్), సంజయ్ బండి (తెలంగాణ) వంటి నేతలను బీజేపీ రంగంలోకి దించింది. ఢిల్లీకి కొత్త మద్యం పాలసీకి సంబంధించిన కేసులో ఆమ్ ఆద్మీ పార్టీ (ఆప్) నేత మనీష్ సిసోడియా అరెస్ట్ అయిన కొద్ది రోజుల తర్వాత ప్రతిపక్ష నేతలు ప్రధాని మోదీకి లేఖ రాశారు. ఈ పాలసీ నవంబర్ 2021లో ప్రారంభించారు. అయితే తొమ్మిది నెలల తర్వాత లెఫ్టినెంట్ గవర్నర్ సక్సేనా మద్యం లైసెన్సుల పంపిణీలో అవినీతికి పాల్పడ్డారని దర్యాప్తు చేయవలసిందిగా సీబీఐని కోరారు. ముఖ్యమంత్రులు కే చంద్రశేఖర్ రావు, మమతా బెనర్జీ, భగవంత్ మాన్, అరవింద్ కేజ్రీవాల్ తదితరులు సంతకం చేసిన లేఖలో కాంగ్రెస్ తప్పిపోయింది. కేరళ ముఖ్యమంత్రి పినరయి విజయన్ ఏకంగా లేఖ రాశారు. "భారతదేశం ఇప్పటికీ ప్రజాస్వామ్య దేశమని మీరు అంగీకరిస్తారని మేము ఆశిస్తున్నాము. ప్రతిపక్ష సభ్యులపై కేంద్ర ఏజెన్సీలను దుర్వినియోగం చేయడం మనం ప్రజాస్వామ్యం నుంచి నిరంకుశంగా మారినట్లు సూచిస్తోంది" అని లేఖలో పేర్కొన్నారు. '2014 నుంచి మీ పరిపాలనలో ఉన్న దర్యాప్తు సంస్థలచే బుక్ చేసిన, అరెస్టు చేసిన 9 రాష్ట్రాల్లో 9 ప్రెస్ మీటు ఏర్పాటు చేయాలని బీజేపీ అధిష్ఠానం ఆయా రాష్ట్రశాఖలకు సూచించినట్లు తెలుస్తోంది. లేఖలపై సంతకాలు చేసిన వారు విచారణకు భయపడే అవినీతి నేతలుగా చూపాలన్నది బీజేపీ వ్యూహమని సంబంధిత వర్గాలు చెబుతున్నాయి. ప్రధాని మోదీకి ప్రతిపక్షాల లేఖకు బీజేపీ ఎలా సమాధానం చెబుతుంతో దాడి చేయబడిన లేదా విచారించిన మొత్తం కీలక రాజకీయ నాయకుల్లో గరిష్టంగా ప్రతిపక్షాలకు చెందినవి. ఆసక్తికరమైన విషయం ఏమిటంటే, బీజేపీలో చేరిన ప్రతిపక్ష రాజకీయ నాయకుల కేసులపై దర్యాప్తు సంస్థలు నెమ్మదిగా సాగుతున్నాయనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.

## అమిత్ పర్యటనలో భద్రతా ఉల్లంఘన

కేంద్ర హెూం మంత్రి అమిత్ షా బుధవారం అగర్తలాలో త్రిపుర మాజీ రాజైన ప్రద్యోత్ మాణిక్య దెబ్బుర్మతో సమావేశమయ్యారు. బీజేపీ, టిప్ర మోతా మధ్య పొత్తుపై చర్చించారు. ఇటీవలే ప్రమాణ స్వీకారం చేసిన త్రిపుర ముఖ్యమంత్రి మాణిక్ సాహాతో కూడా ఆయన సమావేశమయ్యారు. కానీ ఈశాన్య రాష్ట్రంలో అతని ప్రయాణానికి ఊహించని విధంగా ఆయన కాన్వాయ్‌ను అనుసరించే అనధికార కారు. అగర్తలాలోని స్టేట్ గెస్ట్ హౌస్ నుంచి బయలుదేరిన వెంటనే కేంద్ర హెూం మంత్రి కాన్వాయ్‌ను ఫాలో అవుతున్న వైట్ టాటా టిగోర్ కెమెరాలో చిక్కుకున్న భద్రతా ఉల్లంఘన చూపిస్తుంది. అమిత్ షా కాన్వాయ్ వెళు తుండగా పోలీసులు కారును ఆపేందుకు ప్రయత్నించారు. కానీ టిగోర్ భద్రతా వివరాలను తప్పించుకుని కాన్వాయ్‌ను దాటి వేగంగా వెళ్లిపోయింది. అమిత్ షా కాన్వాయ్‌లోని చివరి కారును దాటిన తర్వాత కారు సీన్‌లోకి ప్రవేశించింది. మరికొందరు వీఐపీ కార్లు కూడా అనుసరించాల్సి ఉంది. అనే కోణంలో దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు. గత ఏడాది, ఒక కార్యక్రమంలో అమిత్ షాను కలిసేందుకు వెళ్తున్న ఆంధ్రప్రదేశ్ ఎంపీ వ్యక్తిగత సహాయకుడిలా వ్యవహరించి నందుకు 32 ఏళ్ల వ్యక్తిని ముంబై పోలీసులు అరెస్టు చేశారు.

## ఛత్తీస్‌గఢ్‌లో ఎదురుకాల్పులు: ఇద్దరు కమాండోలకు గాయాలు

ఛత్తీస్‌గఢ్‌లోని సుక్మా జిల్లాలో భద్రతా సిబ్బందికి, నక్సలైట్లకు మధ్య గురువారం జరిగిన ఎన్‌కౌంటర్‌లో సిఆర్‌పిఎఫ్ ఎలైట్ జంగిల్ వార్‌ఫేర్ యూనిట్ కోబ్రాకు చెందిన ఇద్దరు కమాండోలకు స్వల్ప గాయాలైనట్లు పోలీసు అధికారులు తెలిపారు. కాల్పుల్లో కనీసం అరడజను మంది నక్సలైట్లకు బుల్లెట్ గాయాలయ్యాయని వారు తెలిపారు. సిఆర్‌పిఎఫ్‌కి చెందిన స్పెషల్ టాస్క్ ఫోర్స్ (ఎస్‌టిఎఫ్), కమాండో బెటాలియన్ ఫర్ రిజల్యూట్ యాక్షన్ (కోబ్రా) బృందం ఆపరేషన్ ప్రారంభించింది.



## అహ్మదాబాద్ స్టేడియంలో ఇద్దరు ప్రధానుల చక్కర్లు

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, ఆస్ట్రేలియా ప్రధాని ఆంథోనీ అల్బనీస్ గురువారం ఉదయం అహ్మదాబాద్‌లోని నరేంద్ర మోదీ స్టేడియానికి చేరుకున్నారు. భారత్-ఆస్ట్రేలియా మధ్య జరుగుతున్న నాలుగో క్రికెట్ టెస్ట్ మ్యాచ్ ప్రారంభానికి ముందు గోల్ఫ్ కారుపై క్రీడా మైదానంలో చక్కర్లు కొట్టారు. మోదీ, అల్బనియా తమ తమ జట్ల కెప్టెన్లు రోహిత్ శర్మ, స్టీవ్ స్మిత్‌లకు టెస్టు క్యాప్‌లు అందజేశారు. ఇద్దరూ గోల్ఫ్ కారుపై ఆడే టర్ఫ్ రౌండ్‌ను ప్రపంచంలోని అతిపెద్ద క్రికెట్ స్టేడియంలో తమ సీట్లలో కూర్చున్నప్పుడు వేలాది మంది ప్రేక్షకులు హర్షధ్వానాలతో స్వాగతాభినందనలు తెలిపారు.

## పూరి షాపింగ్ కాంప్లెక్స్‌లో భారీ అగ్నిప్రమాదం

ఒడిశాలోని పూరీలోని ఓ షాపింగ్ కాంప్లెక్స్‌లో బుధవారం అర్ధరాత్రి అగ్ని ప్రమాదం జరిగింది. అగ్నిప్రమాదం తర్వాత లక్ష్మీ మార్కెట్ కాంప్లెక్స్ నుంచి 100 మందిని రక్షించారు. ముగ్గురు వ్యక్తులు గాయపడి ఆసుపత్రిలో చేరారు. అగ్నిప్రమాదానికి గల కారణాలు ఇంకా తెలియాల్సి ఉంది. పూరి ఐఐసి టౌన్ పోలీస్ స్టేషన్ ప్రకారం, అగ్నిమాపక యంత్రాలు సంఘటనా స్థలంలో ఉన్నాయని. మంటలను ఆర్పేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయని తెలిసింది.

## ఫిరంగి గుండుకు ముగ్గురు బలి

బిహార్‌లోని గయా జిల్లాలోని ఒక గ్రామంలో బుధవారం హెూలీ జరుపుకుంటున్న వ్యక్తులపై సైన్యం ప్రయోగించినట్లు ఆరోపించిన ఫిరంగి గుండు తగిలి ఒకే కుటుంబంలోని ముగ్గురు వ్యక్తులు మరణించగా, పలువురు గాయపడ్డారు. సంఘటన జరిగిన గులార్వేద్ గ్రామం, బారచట్టి పోలీస్ స్టేషన్ పరిధిలోకి వస్తుంది. ఇది మిలిటరీ ఫైరింగ్ రేంజ్ నుంచి 500 మీటర్ల దూరంలో ఉంది. హెూలీ పర్వదినాల తయారీలో, రంగులతో ఆడుకునే పనిలో నిమగ్నమైన ఓ ఇంటి ప్రాంగణంలో ఫిరంగి గుండు పెంకు పడింది. మృతులను గోవింద్ మాంఝీ (30), కంచన్ కుమారి (27), సూరజ్ మాంఝీ (18)గా గుర్తించారు. పేలుడు శబ్దంతో గ్రామం దద్దరిల్లడంతో స్థానికులు వేడుకలు నిలిపివేసి ఇంటికి చేరుకుని క్షతగాత్రులను సమీపంలోని ఆసుపత్రులకు తరలించారు. తీవ్రంగా గాయపడిన ఇద్దరిని అనుగ్రహ్ నారాయణ్ మగధ్ మెడికల్ కాలేజీ అండ్ హాస్పిటల్‌లో చేర్చారు. ఈ సంఘటన ఉదయం 8.30 గంటలకు జరిగింది. ముగ్గురు వ్యక్తులు ప్రాణాలు కోల్పోగా, గాయపడిన వారిలో ఇద్దరిని ఆసుపత్రిలో చేర్చారు. సమీపంలోని మఘర్ వద్ద ఆర్మీ ఫైరింగ్ రేంజ్ ఉంది, ఇక్కడ లాంగ్-రేంజ్ షార్ట్‌రేంజ్ ఫైరింగ్ ప్రాక్టీస్ జరుగుతుం'దని గయా సిటీ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ అశోక్ కుమార్ ప్రసాద్ తెలిపారు.

## దాడుల ప్రచారం పుకార్లే:స్టాలిన్

బిహార్ నుంచి వలస వచ్చిన కార్మికులపై రాష్ట్రంలో దాడులు జరుగుతున్నాయని పుకార్లు వచ్చాయని, బీజేపీకి వ్యతిరేకంగా ప్రతిపక్షాలు ఐక్యం కావాలని తాను పిలుపిచ్చిన మరుసటి రోజే ఇటువంటి పుకార్లు షికారుచేయడం పట్ల తమిళనాడు ముఖ్యమంత్రి ఎం.కె.స్టాలిన్ విచారం వ్యక్తంచేశారు. 'ఉంగళిల్ ఒరువన్' లేదా 'మీలో ఒకరు' కార్యక్రమంలో పాల్గొన్న స్టాలిన్ ప్రశ్నలకు సమాధానమిస్తూ, ఉత్తర భారత బీజేపీ నాయకులే ఈ పుకార్లకు కారణమని అయన ఆరోపించారు. 'ఉత్తర భారతదేశంలోని కొంతమంది బీజేపీ నాయకులు ఈ పుకార్లను ఉద్దేశపూర్వకంగా పంచుకున్నారు. చాలా సంవత్సరాలుగా ఉత్తరాది రాష్ట్రాల నుంచి వచ్చిన కార్మికులు ఇక్కడ సంతోషంగా ఉన్నారు. పైగా రానురాను వారి సంఖ్య మరింత పెరిగింది ఎందుకంటే వారికి ఇక్కడ ఎటువంటి సమస్య లేదు. కానీ ఎవరో నకిలీ వీడియోలను సృష్టించారు. వలస కార్మికులపై దాడి చేశారని తప్పుదారి పట్టించారని ముఖ్యమంత్రి అన్నారు. తమిళనాడులో వలస కార్మికులకు ఎలాంటి ఇబ్బందులు లేవని. ఈ అంశంపై సమగ్ర విచారణలో తేలిందని స్టాలిన్ చెప్పారు. బిహార్ ముఖ్యమంత్రి నితీష్ కుమార్‌కు వాస్తవాలు తెలియజేసినట్లు ఆయన తెలిపారు.

చైతన్యరథం

https://www.telugudesam.org/

అక్రమంగా వచ్చిన వారిని నిర్బంధించి.. కొన్ని వారాల్లోనే వారిని సొంత దేశానికి పంపిస్తాం. లేదా అటువంటి వారిని రువాండా వంటి ఇతర దేశాలకు తరలిస్తాం. అమెరికా, ఆస్ట్రేలియా మాదిరిగా తిరిగి బ్రిటన్‌లోకి అడుగు పెట్టకుండా నిషేధిస్తాం. -రుషిసునాక్



# కవ్వింపులకు వెళ్తే కదనమే!

### భారత్ వైఖరిపై పాక్‌కు అమెరికా హెచ్చరిక



వాషింగ్టన్ - భారత్‌పై కవ్వింపు చర్యలు ప్రమాదకర పరిస్థితుల్ని తీసుకొస్తాయని పాకిస్థాన్‌ను అమెరికా ఇంటెలిజెన్స్ విభాగం తీవ్రంగా హెచ్చరించింది. ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో సైనిక బలగంతో గతంలో కంటే ధీటుగా భారత్ జవాబు చెప్పగలదని అమెరికా హితవు చెప్పింది. భారత్‌కు పొరుగుదేశాలైన పాకిస్థాన్, చైనాల మధ్య వివాదాలు పెరిగే అవకాశముందని అమెరికా ఇంటెలిజెన్స్ విభాగం అభిప్రాయపడింది. అమెరికా ఇంటెలిజెన్స్ విభాగం వార్షిక నివేదికలో ఈ అంశాన్ని పొందుపరిచింది. ఈ నివేదికను కాంగ్రెస్‌కు ఇంటెలిజెన్స్ విభాగం సమర్పించింది. భారత్, చైనా ద్వైపాక్షిక సరిహద్దు చర్చల్లో సరిహద్దు పాయింట్లను పరిష్కరించుకున్నప్పటికీ, 2020లో దేశాల ప్రాణాంతక ఘర్షణ నేపథ్యంలో సంబంధాలు దెబ్బతింటాయని, ఇది దశాబ్దాలలో అత్యంత తీవ్రమైనదని నివేదిక పేర్కొంది. వివాదాస్పద సరిహద్దులో విస్తరించిన రెండు దేశాల సైనిక విన్యాసాలు రెండు అణుశక్తుల మధ్య సాయుధ ఘర్షణ ప్రమాదాన్ని పెంచుతాయని, ఫలితంగా చైనా ద్వారా అమెరికాకు చెందిన వారికి బెదిరింపులు ఎదురవుతాయని, తద్వారా అమెరికాకు ప్రత్యక్ష బెదిరింపులొస్తాయని నివేదికలో అభిప్రాయపడ్డారు. వాస్తవ నియంత్రణ రేఖ (ఎల్ఏసి)పై నిరంతర తక్కువ స్థాయి ఘర్షణలు ఉధృతమయ్యే అవకాశముందని గతానుభవాలు చెబుతున్నాయని ఇంటెలిజెన్స్ పేర్కొంది. నివేదిక ప్రకారం. రెండు అణ్వాయుధ దేశాల మధ్య పెరుగుతున్న ప్రమాదం కారణంగా భారత్, పాక్ మధ్య సంక్షోభాలు ప్రత్యేక ఆందోళన కలిగిస్తున్నాయి. 2021 ప్రారంభంలో న్యూఢిల్లీ- ఇస్లామాబాద నియంత్రణ రేఖ వెంబడి కాల్పుల విరమణను రెండువైపులా పునరుద్ధరించిన తర్వాత వారి సంబంధాల్లో ప్రస్తుత ప్రశాంతతను బలోపేతం చేయడానికి మొగ్గు చూపుతాయి. పాక్ గనుక కవ్వింపు చర్యలకు పాల్పడితే మోదీ నాయకత్వంలో సైనిక శక్తితో ప్రతిస్పందించడానికి భారత్ గతంలో కంటే ఎక్కువ అవకాశం ఉంది. కశ్మీర్‌లో అశాంతి లేదా భారత్‌లో ఉగ్రదాడులు తీవ్ర ఉద్రిక్తతల సంఘర్షణ ప్రమాదాన్ని పెంచుతా'యని నివేదిక పేర్కొంది.

---

### జార్జియాలో రష్యా అనుకూల చట్టం తెచ్చిన తంటా!

టిబిలిసి - వందలాది మంది ప్రదర్శనకారులు బుధవారం జార్జియా పార్లమెంటు వైపు కవాతు చేశారు. 'విదేశీ ఏజెంట' ముసాయిదా చట్టంపై నిరసన వ్యక్తం చేశారు. ఇది దేశ ప్రజాస్వామ్య వెనుకబాటుతనాన్ని హైలైట్ చేస్తుందని, మాస్కోకు అనుకూలంగా పెట్టే ప్రయత్నమని ప్రదర్శకులు ఆరోపించారు. జార్జియన్, యూరోపియన్ జెండాలను ఊపుతూ నిరసనకారులు కనిపించారు. 'రష్యన్ చట్టం వద్దు!' అంటూ నినాదాలు చేశారు. వారు దేశ రాజధాని టిబిలిసిలోని ప్రధాన అవెన్యూలో పార్లమెంటు వైపు నడిచారు. అంతకు ముందు రోజుల ఆ ప్రాంతంలోనే జరిగిన ప్రదర్శనకారులపై పెద్దయెత్తున మోహరించిన పోలీసులు టియర్ గ్యాస్, వాటర్ క్యానన్లు ఉపయోగించి అరెస్టులకు పాల్పడ్డారు. 3.6 మిలియన్ల జనాభా కలిగిన పర్వత దేశమైన జార్జియా. రష్యా, టర్కీ పశ్చిమ రాష్ట్రాలు,ఇరాన్‌ల మధ్య శతాబ్దాలుగా భౌగోళిక రాజకీయ టగ్ ఆఫ వార్‌కు వేదికగా ఉన్న కాకసస్ మధ్యలో వ్యూహాత్మకంగా ఉంది. ఉక్రెయిన్‌లో యుద్ధం జార్జియాలో ఇప్పటికే అంతర్గత రాజకీయాలను మరింత తీవ్రతరం చేసింది. రష్యాతో కుమ్మక్కై పాలక పక్షం కక్ష సాధింపునకు పాల్పడుతోందని పాశ్చాత్య అనుకూల ప్రతిపక్షం ఆరోపించింది. ముసాయిదా చట్టాన్ని నిరసిస్తూ తర్వాత పెద్ద సంఖ్యలో నగరం మధ్యలోకి తిరిగి వస్తామని ప్రతిపక్ష చట్టసభ సభ్యులు హెచ్చరించారు. నిరసనకారులు పోలీసులపై హింసకు పాల్పడుతున్నారని జార్జియా అంతర్గత మంత్రిత్వ శాఖ మంగళవారం ఆరోపించింది. తమ అధికారులు 66 మంది నిరసనకారులను రాత్రికి రాత్రే అదుపులోకి తీసుకుని అలజడులకు పాల్పడుతున్నారనే అభియోగాలు మోపారని మంత్రిత్వ శాఖ ఒక ప్రకటనలో తెలిపింది.

---

### ఐఎస్ఐ మాజీ జనరల్‌ను తక్షణం కోర్టు మార్షల్: పీఎంఎల్ఎన్ డిమాండ్

ఇస్లామాబాద్ - ఇంటర్ సర్వీసెస్ ఇంటెలిజెన్స్ (ఐఎస్ఐ) జనరల్ (రిటైర్డ్) ఫైజ్ హమీద్‌ను తక్షణం కోర్టు మార్షల్ చేయాలని పాకిస్థాన్ ముస్లిం లీగ్-నవాజ్ (పీఎంఎల్-ఎన్) సీనియర్ వైస్ ప్రెసిడెంట్ మరియం నవాజ్ డిమాండ్ చేశారు. ఒక వెబ్ ఛానెల్‌కిచ్చిన ఇంటర్వ్యూలో. మాజీ స్పైమాస్టర్ రెండేళ్లుగా పీఎంఎల్ ఎన్ ప్రభుత్వాన్ని పడగొట్టడానికి కుట్ర పన్నారని మరయం నవాజ్ ఆరోపించారు. రాజ్యాంగ విరుద్ధ పాత్రను పోషించినందుకు ఫైజ్ హమీద్‌ను శిక్షించాలని , అదే రాజ్యాంగ వ్యతిరేకులకు గుణపాఠం కాగలదని ఆమె పేర్కొన్నారు. అయితే తాను ఏ సంస్థకు వ్యతిరేకం కాదని. వారి చర్యలకు వారి సొంత వ్యక్తులను మాత్రమే బాధ్యులను చేయాలని కోరుకుంటున్నానని. అలా చేయడం వల్ల వారి గౌరవం పెరుగుతుందని ఆమె అన్నారు.

---

## పాక్‌లో 'ఔరత్ మార్చ్' హింసాత్మకం



ఇస్లామాబాద్ -అంతర్జాతీయ మహిళా దినోత్సవం రోజున ప్రతి సంవత్సరం పాకిస్థాన్‌లోమహిళలు తమ మనోవేదనలు వినిపించేందుకు నిర్వహించే ర్యాలీ, మార్చర్లు బుధవారం ఇస్లామాబాద్‌లో హింసాత్మకంగా మారింది. ప్రదర్శనకారులు, పోలీసులమధ్య ఘర్షణ వాతావరణం నెలకొనడంతో ఈ పరిస్థితులు ఏర్పడ్డాయి. తమ ర్యాలీని అడ్డుకునేందుకు పోలీసులు యత్నించారని పలువురు మహిళలు ఆరోపించారు. ఔరత్ మార్చ్ ర్యాలీకి వివిధ రంగాలకు చెందిన మహిళలు, ట్రాన్స్‌జెండర్లు గుమిగూడడంతో ప్రెస్ క్లబ్ వెలుపల హింసాత్మక పోరాటం జరిగింది. మహిళలపై పోలీసులు లాఠీ చార్జి చేశారు. ర్యాలీలో పాల్గొనేవారు మహిళల హక్కుల కోసం నినాదాలు చేశారు. లింగమార్పిడి చేసిన వ్యక్తులతో కలిసి పోలీసులు ప్రశ్నించడానికి వారిని అడ్డుకున్నారు. ఈ ఘర్షణలో ఒక మహిళా రిపోర్టర్, స్థానిక న్యూస్ ఛానెల్‌కు చెందిన కెమెరామెన్‌కు గాయాలయ్యాయి.

ఫెడరల్ క్లైమేట్ చేంజ్ మంత్రి షెర్రీ రెహ్మాన్ కూడా ర్యాలీలో పాల్గొన్నారు. మహిళలపై పోలీసుల దాడిని పాకిస్థాన్ మానవ హక్కుల సంఘం తీవ్రంగా ఖండించింది. మహిళలు ర్యాలీలో పాల్గొనకుండా అడ్డుకునేందుకు మతపరమైన సంస్థలు కుట్రపన్నాయని హక్కుల సంఘం ఆరోపించింది. పౌరులందరి మాదిరిగానే మహిళలకూ శాంతియుత ప్రదర్శనల్లో పాల్గొనే హక్కుందని సంఘం వ్యాఖ్యానించింది.

---

## వచ్చేవారం అగ్రనేతల జలాంతర్గామి పంచాయతీ



వాషింగ్టన్ - అమెరికా, బ్రిటన్, ఆస్ట్రేలియా దేశాధినేతలు వచ్చే వారం అమెరికాలో సమావేశమై భద్రత, విదేశాంగ విధానంపై చర్చిస్తారని, పసిఫిక్‌లో చైనా పెరుగుతున్న దృఢత్వాన్ని ఎదుర్కొనేందుకు అణు జలాంతర్గామి ఒప్పందానికి ముందు మూడు దేశాలు బుధవారం ప్రకటించాయి. 18 నెలల చర్చల తర్వాత ఎనిమిది అణుశక్తితో నడిచే జలాంతర్గాములను పొందే ప్రణాళికలను ఆస్ట్రేలియా వెల్లడిస్తుందని అంచనా వేస్తున్నారు. తమ దేశ చరిత్రలో రక్షణ సామర్థ్యంలో 'అతి పెద్ద ఎత్తు'గా ఆస్ట్రేలియా ప్రధాని ఆంథోనీ అల్బనీస్ పేర్కొన్నారు. ఈ ఒప్పందం ఆస్ట్రేలియా, యునైటెడ్ కింగ్‌డమ్ మరియు యునైటెడ్ స్టేట్స్‌లో ఆకస్ అని వ్యవహరించే ప్రాంతీయ భద్రతా ఒప్పందంలో భాగం. అధ్యక్షుడు జో బైడెన్ వచ్చే సోమవారం కాలిఫోర్నియాలోని శాన్ డియాగోలో అల్బనీస్, బ్రిటిష్ ప్రధాన మంత్రి రిషి సునాక్‌తో కలిసి ఆకస్ గురించి చర్చించనున్నారు. వారితో ప్రత్యేక ద్వైపాక్షిక చర్చలు కూడా జరుపుతారని వైట్ హౌస్ తెలిపింది. ఈ సమావేశాన్ని ఆస్ట్రేలియా, బ్రిటన్ కూడా ప్రకటించాయి. సోమవారం బ్రిటిష్ ప్రభుత్వం భద్రత, రక్షణ, విదేశాంగ విధానానికి సంబంధించిన 'ఇంటిగ్రేటెడ్ రివ్యూ' నవీకరణను కూడా ప్రచురిస్తుందని సునాక్ ప్రతినిధి లండన్‌లో ప్రకటించారు. ఈ ప్రాంతంలో పెరుగుతున్న చైనా ప్రభావం, బీజింగ్ సైనిక విస్తరణ వేగం, పరిమాణం గురించి ఆందోళనకు ఇది పాశ్చాత్య ప్రతిస్పందనగా చెబుతున్నారు.

# సాంకేతికం

చైతన్యరథం
https://www.telugudesam.org/



వాట్సాప్‌లోని 'వ్యూ వన్స్' ఫీచర్ ద్వారా ఫోటోలు, వీడియోలను యూజర్లు ఒక్కసారే చూడగలరు. అవి సేవ్ కావు. స్క్రీన్ షాట్ తీయలేరు. కానీ డెస్క్‌టాప్ వెర్షనలో స్క్రీన్ షాట్ తీస్తున్నట్లు గుర్తించిన వాట్సాప్ ఆ ఫీచర్‌ను పూర్తిగా తొలగించింది.

# టెక్ రంగంలో లేఆఫ్స్

## ఉద్యోగ భద్రతపై టెక్ ఉద్యోగులు ఆందోళన



టెక్ రంగంలో లేఆఫ్స్ పర్వం కొనసాగుతోంది. పలు కారణాలతో గూగుల్, మైక్రోసాఫ్ట్, అమెజాన్, ట్విట్టర్, లింక్డిన్, మెటా వంటి టెక్ దిగ్గజాలు ఒకదాని తర్వాత ఒకటి సంస్థలోని ఉద్యోగులను ఇప్పటికే తొలగించాయి. పలు కంపెనీలు ఇంకా లేఆఫ్స్ కొనసాగిస్తున్నాయి. కాగా, ఈ తొలగింపు పర్వంతో టెక్ ఉద్యోగులు తమ ఉద్యోగ భద్రతపై తీవ్ర భయాందోళన చెందుతున్నారు. ఎప్పుడు ఏ వార్త వినాల్సి వస్తుందోనని ఆందోళన చెందుతున్నారు. ఇలాంటి తరుణంలో మైక్రోసాఫ్ట్‌లోని హెచ్ఆర్ విభాగం మాజీ ఉపాధ్యక్షుడు క్రిస్ విలియమ్స్ రాసిన ఓ కథనం ప్రస్తుతం తెగ వైరల్ అవుతోంది. క్రిస్ కథనం ప్రకారం.. ఈవెంట్ ప్లానింగ్ టీమ్, కొత్త ఇనిషియేటివ్స్ టీమ్, కాంట్రాక్ట్ వర్కర్స్ ఈ మూడు రకాల ఉద్యోగులకు లేఆఫ్స్ ప్రమాదం ఎక్కువగా ఉంటుందని తెలిపారు. కంపెనీల్లో ఎక్కువ రిస్క్ ఉండేది కాంట్రాక్ట్ ఉద్యోగులపైనే అని ఆయన స్పష్టం చేశారు. ఎందుకంటే.. అనుకోని పరిస్థితుల్లో కంపెనీలు కాంట్రాక్టు కార్మికులను వెసులుబాటు కోసం నియమించుకుంటాయని.. అయితే కంపెనీ కష్టకాలంలో ఉన్నప్పుడు మొదటగా తొలగించేది కాంట్రాక్ట్ ఉద్యోగులనేనని వివరించారు. తర్వాత కంపెనీల్లోని ఈవెంట్ ప్లానింగ్ విభాగంతోపాటు సంబంధిత ఇతర డిపార్ట్‌మెంట్లలోని ఉద్యోగులూ జాబ్స్ కోల్పోయే ప్రమాదం ఉందని చెప్పుకొచ్చారు. కంపెనీలు మాంద్యం సమయంలో ఉద్యోగులకు టూర్లు, ఇతర సదుపాయాలను కల్పించని కారణంగా తమ ఖర్చులను తగ్గించుకుంటాయి. అలాంటి సమయంలో ఈవెంట్ ప్లానింగ్ సిబ్బంది అవసరం తగ్గుతుందని ఆయన పేర్కొన్నారు. వీరితోపాటు కంపెనీలో కొత్తగా చేరిన ఉద్యోగులపై కూడా లేఆఫ్స్ ప్రభావం ఉంటుందని క్రిస్ తన కథనంలో వివరించారు. ఇదే సందర్భంలో కంపెనీలో రిస్క్‌లేని ఉద్యోగాలను కూడా క్రిస్ ప్రస్తావించారు. సంస్థలకు నేరుగా లాభాలు తెచ్చిపెట్టే కీలకమైన విభాగాల్లోని ఉద్యోగుల ఉద్యోగాలు సేఫ్ అని చెప్పారు. వారిని తొలగించే అవకాశం తక్కువగా ఉంటుందన్నారు. మానవవనరులు (హెచ్ఆర్), ఫైనాన్స్ విభాగాల్లోని ఉద్యోగులపై లేఆఫ్స్ ప్రభావం చాలా తక్కువగా ఉంటుందన్నారు. ఆయా విభాగాల్లో సిబ్బంది సహజంగానే పరిమితంగా ఉంటారు కాబట్టి అక్కడ కోతలకు ఆస్కారం తక్కువగా ఉంటుందని అభిప్రాయపడ్డారు. ఒకవేళ వారిని తొలగించాల్సి వస్తే మాత్రం కంపెనీలు ఆచితూచి అడుగులు వేస్తాయని క్రిస్ తన కథనంలో వివరించారు.

### టెక్‌న్యూస్




### 30 శాతం ఉద్యోగులపై అప్‌గ్రాడ్ వేటు

మాస్‌లేఆఫ్స్ టెకీలను వణికిస్తున్న క్రమంలో స్టార్టప్స్‌లో వెంచర్ క్యాపిటలిస్టుల నుంచి నిధుల కొరతతో లేఆఫ్స్ చోటుచేసుకుంటున్నాయని స్టార్టప్ కవరింగ్ పోర్టల్ ఎన్‌ట్రాకర్ విశ్లేషిస్తోంది. గత ఏడాది ఐటీ కంపెనీలతో పాటు ఎడ్యుటెక్ కంపెనీలు పెద్దసంఖ్యలో లేఆఫ్స్‌కు తెగబడ్డాయి. మార్కెట్‌లో మందగమనం నెలకొనడంతో ఈ రంగంలో 18,000 మందికి పైగా ఉద్యోగాలు కోల్పోయారు. ఈ ఏడాది జనవరిలో ఎడ్యుటెక్ కంపెనీ అన్‌అకాడమీ నిర్వహించే రెలివెల్ 40 మంది ఉద్యోగులను తొలగించింది. ప్రస్తుతం ఈ కంపెనీ ఎడ్యుకేషన్ బిజినెస్‌ను పక్కనపెట్టి నెక్స్ట్‌లెవెల్ అనే న్యూ యాప్‌పై కసరత్తు సాగిస్తోంది. ఇక బైజూస్ తన ఇంజనీరింగ్ టీమ్స్‌లో 15 శాతం ఉద్యోగులను తొలగించింది. తాజాగా మరో 1000 మంది ఉద్యోగులపై వేటు వేసేందుకు బైజూస్ సిద్ధమైందనే వార్తలు గుబులురేపుతున్నాయి.

### 'టెక్'కేర్

# ఇంటి నుంచే లక్షలు సంపాదించొచ్చని కాల్స్ వస్తున్నాయా?

ఇంటర్నెట్‌లో మునిగితేలుతున్న టీనేజర్లలో 30 శాతం మంది ఇలాంటి సోషల్ ఇంజినీరింగ్ మోసాలకు గురవుతున్నారని సర్వేలు చెబుతున్నాయి. ముఖ్యంగా వ్యక్తిగత అవసరాలు తీర్చుకోవడానికి 'ఎర్న్ ఆన్‌లైన్' ఉచ్చులో చిక్కుకుంటున్నారు చాలామంది. రాబడికి మించిన ఖర్చులు ఉన్న ఉద్యోగులు కూడా 'ఈజీ సెకండ్ ఎర్నింగ్స్' బాధితులు అవుతున్నారు. 'తక్కువ సమయం.. ఎక్కువ ఆదాయం' అని ఊదరగొడుతూ ప్రకటనలు వెల్లువెత్తుతాయి. ఈ లింక్‌లు చాలావరకు ఎంబెడెడ్ మెసేజింగ్ ప్లాట్‌ఫామ్‌ను కలిగి ఉంటాయి. లింక్ క్లిక్ చేయగానే చాటింగ్ ప్లాట్‌ఫామ్ ఓపెన్ అవుతుంది. ఇక సందేశాల పరంపర మొదలవుతుంది. తర్వాత అప్లికేషన్ డౌన్‌లోడ్ లింక్ వస్తుంది. ఆండ్రాయిడ్ ఫోన్లకు .%ఆప్రాఖ%, ఐఫోన్లకు .%ణఫ్గీ% అప్లికేషన్ లింక్స్ వస్తాయి. ఈ యాప్‌లు ప్లేస్టోర్‌లో గానీ, యాప్‌స్టోర్‌లో గానీ అందుబాటులో ఉండవు. వాళ్లు పంపిన లింక్ ద్వారా యాప్ డౌన్‌లోడ్ చేసుకున్న తర్వాత అసలు తతంగం మొదలవుతుంది. ఇన్వెస్ట్‌మెంట్ లింక్ షేర్ చేసి డబ్బులు పంపమని చెబుతారు. మొదటి నాలుగైదు రోజులు టాస్క్‌లు పంపుతూ, అవి పూర్తికాగానే చెప్పినంత సొమ్ము చెల్లిస్తారు. నమ్మకం బాగా కుదిరిందని అనుకున్న తర్వాత భారీగా ఇన్వెస్ట్ చేయాల్సిందిగా అడుగుతారు. పైగా మరో ఇద్దరిని జాయిన్ చేస్తే.. మరిన్ని ప్రయోజనాలు కలుగుతాయని నమ్మబలుకుతారు. 200 శాతం లాభాలు గ్యారెంటీ అని నమ్మించి లూటీ చేస్తారు. తస్మాత్ జాగ్రత్త!



రాంచరణ్ పుట్టినరోజు (మార్చి 27) సందర్భంగా ఆర్‌సీ 15 టైటిల్ ప్రకటన ఉండబోతుందని నిర్మాత దిల్ రాజు క్లారిటీ ఇచ్చేశారు. రాంచరణ్ బర్త్ డేన ఆర్‌సీ 15 టైటిల్ లోగో లాంఛ్ చేసేందుకు శంకర్ టీం ప్లాన్ చేస్తున్నట్లు చెప్పారు.





15

2024 సంక్రాంతి కానుకగా ఆర్‌సీ 15 ప్రేక్షకుల ముందుకు వస్తుందని దిల్ రాజు చెప్పేశారు.



## పుష్ప-2లో సాయిపల్లవి

అల్లు అర్జున్, సుకుమార్ కలయికలో వచ్చిన 'పుష్ప' చిత్రం ఎంతటి సంచలన విజయం సాధించిందో అందరికి తెలిసిందే. ప్రస్తుతం షూటింగ్‌లో వున్న ఈ చిత్రం సీక్వెల్ 'పుష్ప-2'పై ప్రపంచవ్యాప్తంగా అంచనాలు తారాస్థాయిలో వున్నాయి. ప్రస్తుతం చిత్రీకరణ దశలో వున్న ఈ చిత్రంపై ఇప్పుడు ఓ ఆసక్తికరమైన వార్త సోషల్‌మీడియాలో చక్కర్లు కొడుతుంది. ఈ క్రేజీ ప్రాజెక్ట్‌లో క్రేజీ కథానాయిక సాయిపల్లవి నటిస్తుందని ఓ వార్త వైరల్ అవుతుంది. అంతేకాదు ఈ చిత్రంలో ఆమెది అత్యంత కీలకపాత్ర అని, ఆమె పాత్ర నచ్చడంతో సాయిపల్లవి గ్రీన్ సిగ్నల్ ఇచ్చిందని.. ఇందుకు గాను ఆమె పది రోజులు డేట్స్ కేటాయించడం జరిగిందని ప్రచారం జోరందుకుంది. అయితే 'పుష్ప' చిత్ర బృందం తెలిపిన విశ్వసనీయ సమచారం ప్రకారం ఈ చిత్రంలో సాయిపల్లవి నటించడం లేదని, ఈ వార్తల్లో నిజం లేదని తెలిపింది. అంతేకాదు ప్రస్తుతం సాయిపల్లవి కొత్త సినిమా గురించి ఎటువంటి అప్‌డేట్ అధికారికంగా ఏమీ



## బాలీవుడ్‌లో విషాదం: ప్రముఖ దర్శకుడు సతీశ్ కౌశిక్ కన్నుమూత

బాలీవుడ్ సినీ పరిశ్రమలో విషాదం చోటుచేసుకున్నది. ప్రముఖ నటుడు, దర్శకుడు సతీశ్ కౌశిక్ కన్నుమూశారు. 67 ఏండ్ల కౌశిక్ గురువారం తెల్లవారుజామున తుదిశ్వాస విడిచారని సీనియర్ నటుడు అనుపమ్ ఖేర్ ట్విట్టర్ ద్వారా తెలియజేశారు. మరణం ఈ ప్రపంచంలో మరణం అనేది అంతిమమని నాకు తెలుసు. కానీ నా బెస్ట్ ఫ్రెండ్ సతీశ్ గురించి ఇలా రాస్తానని కలలో కూడా అనుకోలేదు. 45 ఏండ్ల తమ స్నేహం ఈరోజుతో ముగిసిందని ట్వీట్‌లో పేర్కొన్నారు. సతీశ్ కౌశిక్ గతంలో కరోనా బారినపడ్డారు. అప్పటి నుంచి ఆయన అనారోగ్య సమస్యలతో బాధపడుతున్నారు.1990లో రామ్ లఖన్, 1997లో సాజన్ చలే ససురాల్ సినిమాలకు ఫిల్మ్‌ఫేర్ (ఉత్తమ హాస్యనటుడు) అవార్డు అందుకున్నారు.



భారత్, ఆస్ట్రేలియా తొలి వన్డే మ్యాచ్ మార్చి 17వ తేదీ నుంచి జరగనుంది.



## ఐసీసీ టెస్టు బౌలింగ్ ర్యాంకింగ్స్ టాప్‌లో అశ్విన్, అండర్సన్

ఐసీసీ టెస్టు బౌలింగ్ ర్యాంకింగ్స్‌లో భారత దిగ్గజ స్పిన్నర్ రవిచంద్రన్ అశ్విన్, ఇంగ్లండ్ ఫాస్ట్‌బౌలర్ జేమ్స్ అండర్సన్ అగ్రస్థానాన్ని పంచుకున్నారు. గత వారం నంబర్ వన్ ర్యాంకింగ్‌ను కైవసం చేసుకున్న అశ్విన్ ఈ వారం ఆరు ర్యాంకింగ్ పాయింట్లు కోల్పోయినా అగ్రస్థానాన్ని మాత్రం అండర్సన్‌తో కలిసి పంచుకున్నాడు. ఇరువురూ 859 పాయింట్లతో సమానంగా ఉన్నారు. కాగా పాట్ కమిన్స్ (849), కగిసో రబాడ(807), నాథన్ లియాన్(769) ఆ తర్వాత స్థానాల్లో ఉన్నారు.

### ఉమెన్ ఐపీఎల్‌లో నేటి మ్యాచ్‌లు

ఆర్సీబీ x యూపీ
(సా.7.30 నుంచి)

# ముగిసిన తొలిరోజు ఆట
## ఖవాజా సెంచరీ.. పటిష్టంగా ఆసీస్



ఆసీస్ తొలిరోజు ఆట ముగిసేసమయానికి ఆసీస్ 90 ఓవర్లలో నాలుగు వికెట్ల నష్టానికి 255 పరుగులు చేసింది. క్రీజ్లో ఖవాజాతోపాటు కామెరూన్ గ్రీన్ (497) ఉన్నాడు. వీరిద్దరూ ఐదో వికెట్‌కు కేవలం 118 బంతుల్లోనే 85 పరుగులు జోడించారు. వరుసగా రెండు టెస్టుల్లో గెలిచి సిరీస్ రేసులో ముందంజలో ఉన్న భారత్‌కు మూడో మ్యాచ్‌లో మాత్రం ఆస్ట్రేలియా షాక్ ఇచ్చింది. దీంతో ప్రపంచ టెస్టు ఛాంపియన్ షిప్ ఫైనల్‌కు వెళ్లేందుకు నాలుగో టెస్టు టీమ్ ఇండియాకి కీలకంగా మారింది. బోర్డర్ - గావస్కర్ ట్రోఫీని సొంతం చేసుకోవాలంటే భారత్ కనీసం డ్రా చేసుకున్నా సరిపోతుంది. దీంతో అహ్మదాబాద్లోని అతిపెద్ద స్టేడియం అయిన నరేంద్ర మోదీ స్టేడియం వేదికగా మ్యాచ్పై సర్వత్రా ఉత్కంఠ నెలకొంది. ఈ క్రమంలో టాస్ నెగ్గిన ఆసీస్ బ్యాటింగ్ ఎంచుకుంది. ఆసీస్ బ్యాటర్ ఉస్మాన్ ఖవాజా (100) శతకం పూర్తి చేశాడు. తొలి నుంచీ అద్భుతమైన ఆటతీరుతో అలరించిన ఖవాజా మొదటి రోజు ఆట చివరి ఓవర్లో బౌండరీతో సెంచరీని తన ఖాతాలో వేసుకున్నాడు. దాదాపు 13 ఏళ్ల తర్వాత ఇలా ఓ లెఫ్ట్ ర్మ్ బ్యాటర్ శతకం సాధించిన రెండో ఆసీస్ బ్యాటర్గా రికార్డు సృష్టించాడు.

